ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -95 పేజీలు - 8 వెల - 03/- గురువారం 23జులై 2026

# నీట్‌పై చర్చకు సిద్ధం..

## రాజకీయాలు చేయొద్దు: కేంద్రం

విద్యార్థుల అంశంపై రాజకీయాలు వద్దని నడ్డా సూచన
ఎన్డీయేతర రాష్ట్రాల్లోనూ పేపర్ లీకులు జరిగాయన్న మంత్రి
ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో చర్చకు రావాలని పిలుపు
సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష విరమించాలని కోరిన నడ్డా
ప్రధాన్ రాజీనామాపై సభలోనే చర్చించాలని సూచన

**న్యూఢిల్లీ,జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**
నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించొద్దని ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సూచించారు.బుధవారం మీడియాతో మాట్లాడిన నడ్డా.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం నీట్ అంశాన్ని మిగతా 2లో.



# పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

ఒక్క దాంటలో కూడా దోషులను తేల్చలేదు
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాల్సిందే
మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్



2లో.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

: ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్
యువత హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టీకరణ
ధర్మేంద్రను తొలగించకుంటే మోదీ రాజీనామా చేయాలన్న ముఖ్యమంత్రి



**కొడంగల్‌జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**
నీట్ పేపర్ లీకేజీ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యువత హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను బాధ్యతల నుంచి తొలగించలేకపోతే, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన పదవికి రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మోదీని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు తన నియోజకవర్గం నుంచే ప్రతిన బూనుతున్నానని ఆయన వెల్లడించారు. మిగతా 2లో.

# భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి రండి

ప్రధాని మోడీని ఆహ్వానించిన సిఎం చంద్రబాబు
సుమారు 30 నిముషాల పాటు వివిధ అంశాలపై చర్చ
పలువురు కేంద్రమంత్రులతోనూ బాబు వరుస భేటీలు
గోదావరి, కావేరీ అనుసంధానంపై పాటిల్‌తో చర్చలు

**న్యూఢిల్లీ,జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రధాని మోదీ అంగీకరించినట్లు తెలుస్తోంది. సుమారు 30 నిమిషాలకు పైగా చంద్రబాబు, మోదీ ముఖాముఖీ భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చలు మిగతా 2లో.



# నీతి ఆయోగ్ సీఈవోగా అనురాగ్ జైన్ నియామకం

రెండేళ్లపాటు సీఈవోగా బాధ్యతలు నిర్వహణ
1989 బ్యాచ్ మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి
కేంద్రం, రాష్ట్రాల్లో నాలుగు దశాబ్దాల పరిపాలనా అనుభవం
విధానాల రూపకల్పన, అమలులో కీలక బాధ్యతలు
'వికసిత్ భారత్' లక్ష్యాలకు నాయకత్వం




2లో.




# ఏపీలో తల్లికి వందనం నిధుల విడుదల..

రాష్ట్ర వ్యాప్తంగా 42.70 లక్షల మంది తల్లులకు లబ్ధి
రూ. 10,120.78 కోట్లను జమ చేయనున్న ప్రభుత్వం
పిల్లల చదువులు కుటుంబానికి తరగని ఆస్తి అన్న లోకేశ్

2లో.

# అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్
8 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు ఆమోదం
సేకరించే ధాన్యం 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు
ప్రధాని మోదీకి కృతజ్ఞత తెలిపిన కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ,జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో అదనపు పరిమాణంలో వరి ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రబీ సీజన్‌కు సంబంధించి మిగతా 2లో.



# "మా సమయం వృథా చేయొద్దు"

: విద్యార్థుల నిరసనపై పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం
విద్యార్థుల నిరసనపై పోలీసుల చర్యను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్
తక్షణ విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు ధర్మాసనం

**న్యూఢిల్లీ,జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**
జాతీయ స్థాయి పరీక్షల్లో అవకతవకలపై విద్యార్థులు చేపట్టిన 'చలో సంసద్' నిరసన సందర్భంగా పోలీసుల చర్యను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది ఈ అంశాన్ని ప్రస్తావించగా, "మా సమయం వృథా చేయొద్దు" అంటూ భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ మిగతా 2లో.



# మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్..

కుమారుడి ప్రమాద కేసులో కుట్ర ఆరోపణలు
నివాసం నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలింపు
ఇమరో వ్యక్తిని కేసులో ఇరికించేందుకు ప్రయత్నించారని అభియోగం



**శ్రీకాకుళం జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**
శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ జీఎంఈ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మిగతా 2లో.

# మొద్దునిద్ర పోతున్న ప్రభుత్వాన్ని తట్టి లేపాల్సిందే

## పొగాకు రైతులను పట్టించుకోని బాబు

మద్దతు ధరలు దక్కక పోవడంతో రైతులకు నష్టం
మా ప్రభుత్వ హయాంలో 3వేల కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్
త్వరలోనే గోదావరి జిల్లాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటా
పొగాకు రైతులకు అండగా ఉంటానని వైఎస్ జగన్ హామీ

**అమరావతి,జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**
ధరల సంక్షోభంతో తల్లడిల్లుతున్న పొగాకు రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు 10 రోజుల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని లేపడం సులభం. కానీ నిద్ర నటిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని లేపాలంటే మరింత గట్టిగా ఒత్తిడి తీసుకురావాల్సిందే. రైతులకు శాశ్వతంగా మంచి జరగాలంటే ప్రజా ప్రభుత్వం రావాల్సిందే. అయితే అప్పటివరకు రైతుల సమస్యలను వదిలిపెట్టకుండా ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తాం అని అన్నారు. బుధవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా 2లో.



# "మా సమయం వృథా చేయొద్దు"

**మొదటిపేజీ తరువాయి**

నేతృత్వంలోని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇవాళ ఉదయం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు ఈ పిటిషన్ వచ్చింది. విద్యార్థులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, అందుకు సంబంధించిన వీడియో ఆధారాలు తన వద్ద ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాటిని పరిశీలించి, రేపు (గురువారం) విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. దీనిపై స్పందించిన సీజేఐ.. "మేము వీడియోలు చూడాలనుకోవడం లేదు. వాటిని చూసే సమయం మాకు లేదు. మీ, మా సమయాన్ని వృథా చేయొద్దు" అని స్పష్టం చేస్తూ తక్షణ విచారణ అభ్యర్థనను తోసిపుచ్చారు.జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో జరిగిన నీట్ వంటి పరీక్షల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత జులై 20, 21 తేదీల్లో 'చలో సంసద్' కార్యక్రమం చేపట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం రోజున జంతర్ మంతర్ వద్ద ఈ నిరసన చేపట్టగా, అది ఉద్రిక్తంగా మారింది.

పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను అడ్డుకునేందుకు భద్రతా సిబ్బంది ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు, బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు, భద్రతా సిబ్బంది గాయపడినట్లు సమాచారం. అయితే, ఆందోళనకారులు హింసాత్మకంగా, అదుపు తప్పి ప్రవర్తించారని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు.

ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను నిన్న ఢిల్లీ హైకోర్టు కూడా అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ నేతృత్వంలోని ధర్మాసనం, "ఇలాంటి అన్ని విషయాల్లోకి కోర్టును లాగొద్దు" అని వ్యాఖ్యానిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది.

ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా ఇదే తరహాలో స్పందించడం చర్చనీయాంశంగా మారింది. సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టు రెండూ తక్షణ విచారణకు నిరాకరించడంతో పిటిషనర్లు ఇప్పుడు సాధారణ రిజిస్ట్రీ ప్రక్రియ ద్వారా తమ పిటిషన్ ఎప్పుడు విచారణకు వస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

**మొదటిపేజీ తరువాయి**

బీజేపీ గాడ్సే వారసత్వానికి ప్రతీక అయితే, కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న వారసత్వం కలిగిన పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు.

నరేంద్ర మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ కలిసి ఈ దేశాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో వారిని ఏమాత్రం విజయం సాధించనివ్వబోమని హెచ్చరించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో వీధుల నుంచి పార్లమెంటు వరకు పోరాటం సాగించి బీజేపీని ఓడిస్తామన్నారు. యువత భవితవ్యంతో, దేశ భవిష్యత్తుతో మోదీ చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు.నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలపై నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు ఇతర విపక్షాలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ పరిణామాల వల్ల విద్యార్థులు మానసికంగా, విద్యాపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థపై ప్రజలకు తిరిగి నమ్మకం కలిగించాలంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలంటూ ఇప్పటికే పలు వర్గాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. పరీక్షల నిర్వహణలో లోపాలు జరిగాయని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించి, భవిష్యత్తులో సంస్కరణలు చేపడతామని ప్రకటించినప్పటికీ, విపక్షాలు మాత్రం కేంద్ర మంత్రిపై వేటు వేయాల్సిందేనని పట్టుబడుతున్నాయి.

# మొద్దునిద్ర పోతున్న ప్రభుత్వాన్ని తట్టి లేపాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

పొగాకు రైతులతో వైఎస్ జగన్ నిర్వహించిన సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా పొగాకు రైతులతో నిర్వహించిన సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. పొగాకు రైతులకు అండగా నిలవడం నా బాధ్యత.అందుకే వచ్చే వారం లేదా పది రోజుల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తానని అన్నారు. మా ప్రభుత్వ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు దాదాపు రూ.3,000 కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేశాం. ఐదేళ్లలో పంటల కొనుగోళ్లు, మార్కెట్ జోక్యం కోసం రైతుల తరఫున సుమారు రూ.7,800 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి రైతుభరోసా కేంద్రాన్ని వ్యవసాయ ధరల పర్యవేక్షణ కేంద్రంగా మార్చాం. ప్రతి పంటకు కనీస గిట్టుబాటు ధరలను ఆర్బీకేల్లో బోర్డులపై ప్రదర్శించాం. ధరలు కనీస స్థాయి కంటే తగ్గిన వెంటనే ఆర్బీకే వ్యవసాయ సహాయకుడు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసే వ్యవస్థను తీసుకొచ్చాం. గత ఏడాది ప్రకాశం జిల్లాలో పొగాకు రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నాను. ఈసారి గోపాలపురం లేదా జంగారెడ్డిగూడెంలో రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి కష్టాలు తెలుసుకుంటాను. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమాన్ని అక్కడి నుంచే ప్రారంభిస్తాను. ఈ పర్యటన తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకపోతే కొద్దిరోజుల వ్యవధిలో కందుకూరులో మరో పర్యటన నిర్వహిస్తాను. పొగాకు రైతుల సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం స్పందించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తాను. ఏ జిల్లాలో, ఏ పంట రైతులు ఇబ్బందులు పడుతున్నా వైఎస్సార్‌సీపీ వారికి అండగా నిలుస్తుందని అన్నారు. పొగాకు వేలం ప్రారంభమై దాదాపు 94 రోజులు గడిచినా పండిన పంటలో కేవలం 16.5 శాతం మాత్రమే కొనుగోలు చేశారు. రాష్ట్రంలో సుమారు 232 మిలియన్ కిలోల పొగాకు పండితే ఇప్పటివరకు కేవలం 38 మిలియన్ కిలోలు మాత్రమే కొనుగోలు చేశారు. సాధారణంగా 100 రోజుల్లో పూర్తి కావాల్సిన కొనుగోలు పక్రియలో 94 రోజులు గడిచినా ఐదో వంతు పంట కూడా కొనకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. సెప్టెంబరులో కర్ణాటకలో వేలం ప్రారంభమైతే వ్యాపారులు అక్కడికి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. అప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన పంటను ఎవరు కొంటారనే భయాందోళన రైతుల్లో నెలకొందన్నారు. పొగాకు ధర రూ.200కు తగ్గకూడదని చంద్రబాబు సమీక్షలో చెప్పిన మరుసటి రోజే మార్కెట్లో ధరలు భారీగా పడిపోయాయి. పొదిలిలో రూ.179, టంగుటూరులో రూ.184, కనిగిరిలో రూ.184, కందుకూరులో రూ.186, జంగారెడ్డిగూడెంలో రూ.170, గోపాలపురంలో రూ.130కు కొనుగోలు చేశారు. చంద్రబాబు హెచ్చరించిన మరుసటి రోజే ధరలు పడిపోవడం వ్యాపారుల సిండికేట్ ఎంత బలంగా ఉందో తెలియజేస్తోంది. 'ఏదో ఒక ధరకు మా పంట కొనండి ..మమ్మల్ని బతికించండి' అని రైతులు వేడుకోవాల్సిన దుస్థితికి చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చింది. కొనుగోళ్లలో నో-బిడ్లు పెట్టడం,పెద్దఎత్తున బేళ్లను తిరస్కరించడం ద్వారా రైతులను మరింత నష్టపరుస్తున్నారు. వ్యాపారుల మధ్య పోటీ పెరిగి రైతులకు మంచి ధర రావాలనే ఉద్దేశంతో టొబాకో బోర్డు ఏర్పాటైంది. కానీ చంద్రబాబు పాలనలో ఆ లక్ష్యమే పూర్తిగా దెబ్బతింది. వ్యాపారులంతా సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గిస్తున్నా ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తోంది. నిబంధనలు పాటించని కంపెనీలపై ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. ఏ కంపెనీ లైసెన్సునూ సస్పెండ్ చేయలేదు. ఒక్క వ్యాపారినీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టలేదు. ఎంత పంట వేయాలో, ఎంత పరిమాణంలో కొనుగోలు చేస్తామో ముందుగా హామీ ఇచ్చిన లైసెన్సు దారులు ఇప్పుడు తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. వారు ఇచ్చిన హామీ మేరకు రైతులకు నష్టం రాని ధరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. మార్క్‌ఫెడ్‌ను కొనుగోళ్లలోకి తీసుకొచ్చి ప్రభుత్వం రైతుల తరఫున నిలబడుతోందనే బలమైన సంకేతం ఇవ్వాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా మార్క్‌ఫెడ్‌ను పొగాకు వేలం ఎ÷-లాట్‌ఫారంపైకి తీసుకొచ్చాం. మార్క్‌ఫెడ్ రంగప్రవేశంతో మార్కెట్లో నిజమైన పోటీ ఏర్పడి వ్యాపారుల సిండికేట్ విచ్ఛిన్నమైంది. ప్రభుత్వం రైతుల తరఫున కొనుగోళ్లకు సిద్ధంగా ఉందనే భయం వ్యాపారుల్లో ఏర్పడటంతో పొగాకు ధరలు పెరిగాయి. కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రం మార్క్‌ఫెడ్‌ను కొనుగోళ్లలోకి రానివ్వకుండా అడ్డుకుంటోంది. దీనివల్ల వ్యాపారుల సిండికేట్‌కు మరింత బలం చేకూరుతోందన్నారు. సీఎం యాప్ కంటిన్యూయస్ మానిటరింగ్ ఆఫ్ అగ్రికల్చరల్ ప్రైసెస్ అండ్ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ధరలను నిరంతరం పర్యవేక్షించాం. ప్రతి జిల్లా జాయింట్ కలెక్టర్‌ను మార్క్‌ఫెడ్ జాయింట్ ఎండీగా నియమించి ధరలు పడిన ప్రాంతంలో వెంటనే కొనుగోళ్లు చేపట్టేలా వ్యవస్థను ఏర్పాటు చేశాం. ప్రభుత్వం వెంటనే మార్కెట్లో జోక్యం చేసుకోవడంతో పోటీ ఏర్పడి రైతులకు గిట్టుబాటు ధరలు లభించాయి. గతంలో ప్రభుత్వం రైతులకు తోడుగా ఉందనే భరోసా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం తమకు అండగా లేదనే భావన రైతుల్లో నెలకొంది. ప్రభుత్వ నిర్లక్ష్యమే దళారులు, వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకునే పరిస్థితికి కారణమైంది.పొగాకు రైతులకు న్యాయం జరిగే వరకు మా పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం'అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

# పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

**న్యూఢిల్లీ,జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**

గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులు ఎవరో తేలలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా రాహెల్ గాంధీ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతిమయంగా ఉందని ఆరోపించారు. ఆయన రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన రాజీనామాకు విద్యార్థులు పట్టుబడుతున్నారని, ఇది సరైన డిమాండేనని వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి ప్రతిబింబంగా మారిన ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. గత పదేళ్లల్లో సుమారు 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయి. అంటే.. సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగింది. కోట్ల మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడింది. కానీ ఒక్క కేసులో కూడా దోషులెవరో తేలలేదు. ఇలా ఎందుకు జరిగిందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకప్పుడు దేశానికి సంపదగా ఉన్న విద్యారంగం ఎన్డీయే పాలనలో ధ్వంసమైందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య భారంగా మారిందని చెప్పారు. కోచింగ్‌పై నీట్ అభ్యర్థుల వార్షిక ఖర్చు రూ.1.32 లక్షల కోట్లని అన్నారు. ఇది విద్యారంగం వార్షిక బడ్జెట్ రూ.1.42 లక్షల కోట్లకు దాదాపు సమానమని వ్యాఖ్యానించారు. సంపన్నుల కోసమే ఉద్దేశించిన ఈ వ్యవస్థలో పేదలకు స్థానం లేదని అన్నారు. సోమవారం నిరసనల సందర్భంగా విద్యార్థులపై లాఠీ చార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందేనని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల విషయంలో ఏం జరుగుతోంది. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోంది. కానీ, ఈ ప్రభుత్వం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయించింది. మధ్యతరగతి కుటుంబాలకు చదువు ఆర్థిక భారంగా మారింది. విద్యపై రూ.1.4లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్రం చెబుతోంది. కానీ, గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి. దీని వల్ల 7.50కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులు ఎంత బాధపడుతున్నా.. ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదు. ఈ పేపర్ లీకేజీ ఘటనల్లో ఇప్పటివరకు శిక్షపడిన నేరస్థుల సంఖ్య సున్నా అని రాహుల్ విమర్శించారు. దేశ యువతకు ఉద్యోగాలు లేవు. విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నాశనం చేస్తోంది. మన దేశంలో చైనా వస్తువుల సంఖ్య పెరిగింది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బ్యాంకులను బడా వ్యాపారులు లూటీ చేస్తున్నారు. ఏఐ వల్ల కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు పోతున్నాయి. కేంద్రం విధానాల వల్ల పేదలు, విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులంటే మనకు శత్రువులు కాదు. ఈ దేశ భవిష్యత్తు అన్న విషయం కేంద్రం గుర్తుంచుకోవాలని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారు. లీకేజీకి బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని యువత డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని యువత కోరుకుంటోంది. ఆందోళన చేస్తోన్న యువతపై దాడి చేసిన వారికి శిక్ష పడాలని కోరుతోంది. ఇక, ఈ వైఫల్యాలకు గానూ ప్రధాని క్షమాపణలు చెప్పాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల డిమాండ్లకు మేం పూర్తి మద్దతు ప్రకటించాం అని రాహుల్ వెల్లడించారు. విద్యార్థుల ఆందోళనను మేం రాజకీయాలకు వాడుకోవట్లేదు. ప్రతిపక్ష నేతగా ప్రజల గళం వినిపించడం నా బాధ్యత. దీనిపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు కేంద్రం అవకాశం ఇవ్వట్లేదు. అందుకే విద్యార్థులకు మద్దతుగా వీధుల్లోకి వచ్చాం. నిన్న నిరసనల్లో నా పట్ల జరిగిన దానికి బాధపడటం లేదు. విద్యార్థులకు జరుగుతోన్న నష్టం విషయంలోనే బాధగా ఉంది. పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ప్రజల కోసం ఎన్ని దెబ్బలు తినేందుకైనా నేను సిద్ధం అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు

# భోగాపురం రండి

**మొదటిపేజీ తరువాయి**



జరిగినట్లు సమాచారం. ఈరోజు(బుధవారం) చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రధానిని కలిశారు. ప్రధానితో చంద్రబాబు భేటీ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం జరిగింది. టీడీపీ ఎంపీ అప్పలనాయుడిని భోగాపురం విమానాశ్రయం ఉన్న స్థానిక ఎంపీ అంటూ ప్రధాని మోదీకి ఆత్మీయంగా పరిచయం చేశారు. అప్పలనాయుడు నాకు తెలుసు... ఆయన ప్రతిరోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారు' అంటూ ఎంపీని ప్రధాని అభినందించారు. చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహించారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర మంత్రి పీయుష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాలు పాటు జరిగిన సమావేశంలో ఏపీకి కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.ఇందులో భాగంగా కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. గోదావరి - కావేరీ నదుల అనుసంధానంపై కీలక చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. గోదావరి - కావేరీ అనుసంధానంపై భాగస్వామ్య రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం నుంచి కావేరీ అనుసంధానం కన్నా బనకచర్ల నుంచి కావేరీ అనుసంధానం మంచిదని కేంద్ర జల్‌శక్తి శాఖ సూచించినట్లు తెలుస్తోంది. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని జల్‌శక్తి శాఖ.. అన్ని రాష్ట్రాలు భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు. సముద్రంలోకి నీరు పోవడం కంటే.. ఉపయోగంలోకి వస్తే బాగుంటుందని కేంద్ర జల్‌శక్తి మంత్రికి సీఎం సూచించారు. అన్ని రాష్ట్రాలను ఒప్పిస్తే కేంద్ర ప్రతిపాదనతో తనకు అభ్యంతరం లేదని.. అందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరగా.. ఇందుకు కేంద్ర జల్‌శక్తి శాఖ అంగీకరించినట్లు తెలుస్తోంది.

## అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి**

అదనంగా మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సవరించిన అంచనాల ప్రకారం, మొత్తం సేకరణ పరిమితిని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ధాన్యం కొనుగోలు కోటాను పెంచినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా, ధాన్యం నిల్వ, రవాణా పరంగా ఎదురయ్యే సవాళ్లు కూడా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ కీలక రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది. కేంద్రం నుంచి ఇలాంటి సానుకూల నిర్ణయం వెలువడటం వల్ల మార్కెట్లు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. ఫలితంగా రైతులు ఆందోళనతో తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తదు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు మేలు చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. అదనపు ధాన్యం సేకరణ ప్రక్రియ, గడువు తదితర అంశాలపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.

## నీతి ఆయోగ్ సీఈవోగా అనురాగ్ జైన్ నియామకం

సీనియర్ ఐఏఎస్ అధికారి అనురాగ్ జైన్‌ను నీతి ఆయోగ్ కొత్త ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సీఈవో)గా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గ నియామకాల కమిటీ (ఏసీసీ) ఆమోదం తెలిపింది. ఆయన రెండేళ్లపాటు లేదా తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ బాధ్యతలు నిర్వహించనున్నారు.1989 బ్యాచ్‌కు చెందిన మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన అనురాగ్ జైన్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల పరిపాలనా అనుభవం ఉంది. కేంద్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాల్లో పలు కీలక పదవులు నిర్వహించిన ఆయన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశ్రామిక విధానాలు, పెట్టుబడుల ప్రోత్సాహం, పరిపాలనా సంస్కరణల అమలులో విశేష అనుభవాన్ని సంపాదించారు.నీతి ఆయోగ్ సీఈవోగా ఆయన కేంద్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన, అమలు, రాష్ట్రాలతో సమన్వయం, దీర్ఘకాలిక అభివృద్ధి వ్యూహాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించనున్నారు. అలాగే 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు అవసరమైన విధానాల అమలును ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి వంటి అంశాలపై నీతి ఆయోగ్ చేపడుతున్న కార్యక్రమాలకు నాయకత్వం వహించనున్నారు.

## ఏపీలో తల్లికి వందనం నిధుల విడుదల..

**అమరావతి,జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):**

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'తల్లికి వందనం' పథకం నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 42.70 లక్షల మంది అర్హులైన తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లను ప్రభుత్వం జమ చేస్తోంది. ప్రతి విద్యార్థి తల్లికి రూ.13,000 చొప్పున అందుతున్న ఈ నిధుల జమ ప్రక్రియ ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఈ ఆర్థిక సాయాన్ని అందజేయడం వల్ల విద్యార్థుల చదువులకు ఎటువంటి అవాంతరాలు ఎదురుకావని అన్నారు. పిల్లలే మన అసలైన సంపదని, వారి చదువులే కుటుంబానికి తరగని ఆస్తి అని వ్యాఖ్యానించారు. గతంలో ఉన్న ఆంక్షలను తొలగించి, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఈ పథకం ఫలాలను వేర్వేరుగా వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం చేస్తున్న దాదాపు 67.47 లక్షల మంది విద్యార్థులకు దీనివల్ల ప్రయోజనం కలుగుతోందని వివరిస్తూ, పిల్లల చదువు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి తల్లికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్..

**మొదటిపేజీ తరువాయి**

ఇటీవల అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ నడిపిన బైక్ ఢీకొనడంతో గొర్రెల కాపరి దానయ్య మృతిచెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ కేసులో కుమారుడిని కాపాడేందుకు అప్పలరాజు కుట్ర చేశారని పోలీసులు ఆరోపిస్తున్నారు.ప్రమాదానికి కారణమైన ఆరవ్ వర్మకు బదులుగా సిద్ధార్థ త్యాడి అనే వ్యక్తిని కేసులో ఇరికించి జైలుకు పంపే ప్రయత్నం చేశారని, బాధిత కుటుంబాన్ని ప్రలోభపెట్టారని, అలాగే ప్రమాదానికి సంబంధించిన బైక్‌ను మార్చి ఆధారాలను తారుమారు చేయాలని చూశారన్న అభియోగాలతో అప్పలరాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే ఆయన్ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నీట్‌పై చర్చకు సిద్ధం..

**మొదటిపేజీ తరువాయి**

అత్యంత సీరియస్‌గా తీసుకుంటోందన్నారు. అయితే ప్రతిపక్షాలు విద్యార్థుల సమస్యలను రాజకీయ కోణంలో చూస్తున్నాయని విమర్శించారు. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పంజాబ్, కేరళ, కర్ణాటక వంటి ఎన్డీయేతర పాలిత రాష్ట్రాల్లో కూడా పేపర్ లీక్ ఘటనలు జరిగాయని గుర్తుచేశారు. వాటిపై ప్రతిపక్షాలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.పార్లమెంట్‌లో బిజినెస్ అడ్వైజరీ కమిటీ ఎంత సమయం కేటాయించినా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నడ్డా తెలిపారు. పరీక్షల వ్యవస్థను మరింత పారదర్శకంగా, పటిష్ఠంగా మార్చేందుకు ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రిలో పరామర్శించినట్లు నడ్డా వెల్లడించారు. ఆయన దీక్ష విరమించి యువతకు సానుకూల దిశలో నాయకత్వం వహించాలని కోరినట్లు చెప్పారు. వాంగ్‌చుక్ ప్రభుత్వానికి లేఖ రాశారని, దానికి తగిన విధంగా స్పందిస్తామని తెలిపారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై స్పందించిన నడ్డా.. అలాంటి అన్ని అంశాలపై పార్లమెంట్‌లోనే చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు.

# గర్భిణి మృతి- రేఖ నర్సింగ్ హోమ్‌పై కేసు నమోదు చేయాలి

**ఎమ్మిగనూరు, జూలై 22 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు పట్టణంలో గర్భిణి జి. ఉరుకుందమ్మ మృతి ఘటనపై రేఖ నర్సింగ్ హోమ్ యాజమాన్యం, డాక్టర్ రేఖ, చికిత్సలో పాల్గొన్న వైద్యులు, నర్సులు మరియు సంబంధిత సిబ్బందిపై వైద్య నిర్లక్ష్యం ఆరోపణలతో తక్షణమే కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మిగనూరు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కనిగిరి రాముడుకు బుధవారం లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో గర్భిణి మరణానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని, రేఖ నర్సింగ్ హోమ్‌లోని చికిత్స రికార్డులు, కేస్ షీట్లు, రిఫరల్ వివరాలు, అంబులెన్స్ రికార్డులు, సీసీటీవీ ఫుటేజ్ (ఉంటే) తదితర ఆధారాలను



స్వాధీనం చేసుకుని నిజానిజాలను వెలికితీయాలని వారు కోరారు. విచారణలో వైద్య నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని, అవసరమైతే భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని, అలాగే ఉన్నతాధికారులను కలిసి స్వతంత్ర వైద్యుల కమిటీతో విచారణ జరిపించాలని కోరనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రామతీర్థం అమ్రేష్, గడ్డం నాగేంద్ర, రాజేష్, నరసన్న, మాల నరసప్ప, లక్ష్మన్న, రఘు, గడ్డం హుసేని పాల్గొన్నారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులు మాదిగుండు ఈరన్న, సునీత, వీరమ్మ, చిన్న వీరమ్మ తదితరులు హాజరయ్యారు.
గమనిక: ఫిర్యాదులో చేసిన ఆరోపణలు బాధిత కుటుంబ సభ్యుల వాదనలు మాత్రమే. ఈ ఆరోపణలపై సంబంధిత నర్సింగ్ హోమ్ లేదా వైద్యుల స్పందన, అలాగే అధికారుల విచారణ ఫలితాలు ఇంకా వెల్లడి కాలేదు.

# నేడు భారత జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం.

**ఆళ్లగడ్డ జులై 22 రిపబ్లిక్ న్యూస్.**
ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆళ్లగడ్డ ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ అధ్యక్షులు టి. అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ఇండియన్ గ్లోబల్ హైస్కూల్ లో జాతీయ జెండాలతో జాతీయ పతాకశీ దత్తత దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు అందరూ భారత్ మాతాకీ జై మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేస్తూ జాతీయ జెండా కు సెల్యూట్ చేసి జనగణమన జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షులు అమీర్ బాషా మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు తెలుగు తేజం పింగళి వెంకయ్య గారు రూపొందించిన త్రివర్ణ పతకాన్ని 1947జులై 22వ తేదీన భారత రాజ్యాంగ సభ అమోదించిన రోజును జాతీయ జెండా స్వీకరణ దినోత్సవశీగా జరుపుకుంటున్నాము.




మన జాతీయ జెండా దేశ సమగ్రతను, సార్వాభౌమత్వానికి, స్వాతంత్ర నికి చిహ్నం మన జాతీయ జెండా దేశానికే గర్వ కారణం ప్రతి పౌరుడు జాతీయ పతాకాన్ని గౌరవించి సెల్యూట్ చేయాలి అంటూ



స్వాతంత్ర సమర యోధుల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమం లో కారస్పాండెంట్ ప్రసాదరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బాలస్వామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్తిని, విధార్థులు పాల్గొన్నారు

# తల్లికి వందనం దేశ చరిత్రలోనే రికార్డ్

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**గాడి తప్పిన విద్యా వ్యవస్థను**
**ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత నారా లోకేష్ దే**
**ఏపీ ని జగన్ రెడ్డి స్కామాంధ్రప్రదేశ్ గా మార్చారు**
**సీబీఎన్ అనే బ్రాండ్ రాష్ట్రానికి వరం**
**ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం సంక్షేమం, జూలై 22,( రిపబ్లిక్ న్యూస్):**
తల్లికి వందనం దేశంలోనే ఒక రికార్డ్ అని బడికి వెళ్లే పిల్లలకు ఒకేసారి రూ.10120 కోట్లు అందించడం ఒక కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం కింద నిధులు విడుదల చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరితో కలిసి ఆయన మీడియాసమావేశం నిర్వహించారు.

**జగన్ రూ.10 లక్షల కోట్లు అప్పులు పెట్టిపోతే ..**
**మళ్లీ గాడిలో పెట్టాం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. పైగా రాష్ట్రంలో అనేక స్కాములను చేసి ఆంధ్రప్రదేశ్ ను స్కామాంధ్రప్రదేశ్ గా మార్చారని విమర్శలు చేశారు. లిక్కర్ స్కాంలో 3500



కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని...ఇందులో రోజుకు ఒకరి పేరు బయటకు వస్తోందని దగ్గుపాటి అన్నారు. బటన్లు నొక్కుతున్నామంటూ కేవలం వైసీపీ వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించి మిగిలిన వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. జగన్ రెడ్డి 10 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. కేవలం సిబిఎన్ అనే ఒక బ్రాండ్ తో ప్రఖ్యాత గూగుల్ వంటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాలో ఐదవ జనరేషన్ కు చెందిన ఫైటర్ జట్లు తయారవుతాయంటే అది మన ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు.

**జగన్ అవినీతిలో కూరుకుపోయి**
**విద్యాశాఖను నిర్వీర్యం**

గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ ను అభివృద్ధి చేశారు కాబట్టే... తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం ఆదాయం ఒక హైదరాబాద్ నుంచే వస్తోందని దగ్గుపాటి అన్నారు. జగన్ రెడ్డి అవినీతిలో కూరుకుపోయి విద్యాశాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఇలాంటి శాఖను తీసుకున్న మంత్రి నారా లోకేష్ నేడు దేశంలోనే ఒక ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు పోటీ పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు సిఫార్సులు చేయమని తనను అడుగుతున్నారంటే విద్యా శాఖలో వచ్చిన మార్పులను మనం అర్థం చేసుకోవచ్చన్నారు. గతంలో పిల్లల చదువుకునే పుస్తకాలు, బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి తన బొమ్మలు వేసుకున్నారన్నారు.

**విద్య కోసం ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఒక**
**ఆంధ్రప్రదేశ్ మాత్రమే**

పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి గొప్ప వ్యక్తుల ఫోటోలతో విద్యా కానుక కిట్లను అందజేస్తున్నారన్నారు. గత ఏడాది 64 లక్షల మందికి తల్లికి వందనం పథకం అమలు చేశారన్నారు. ఈ ఏడాది 67 లక్షల మందికి 10వేల 120 కోట్ల రూపాయల మేర తల్లికి వందనం కింద విడుదల చేశారన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున విద్య కోసం ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని దగ్గుపాటి అన్నారు. గతంలో ఇంట్లో ఒక్కరికి మాత్రమే ఈ సహాయమందేదని.. మిగిలిన పిల్లలు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. కానీ అలాంటి అవకాశం లేకుండా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారని... ఇది మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# రాజకీయ నాటకాలతో రైతులను తప్పుదోవ పట్టించొద్దు జగన్ మోహన్ రెడ్డి

## -వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల భోజమ్మ

**దేవనకొండ, జూలై 22 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
రాష్ట్రంలోని పొగాకు, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల భోజమ్మ తెలిపారు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు రెండు రోజులు ఢిల్లీలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, లలన్ సింగ్ , శివరాజ్ సింగ్ చౌహన్ లతో విస్తృతంగా చర్చలు జరిపామని, రైతులకు ఊరటనిచ్చే నిర్ణయాలు త్వరలో వెలువడనున్నాయని వెల్లడించారు.....ముడి పొగాకుపై జీఎస్టీ తగ్గింపు, అదనపు ఆర్థిక సాయం, ఆక్వా ఫీడ్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని తెలిపారు...
గత ఏడాది పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఈసారి టొబాకో బోర్డు అనుమతించిన 1.44 మిలియన్ కిలోల ఉత్పత్తికి దాదాపు రెట్టింపు స్థాయిలో సాగు చేశారని తెలిపారు... అదే సమయంలో అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు, ముడి పొగాకుపై జీఎస్టీ 27 శాతం నుంచి 40 శాతానికి పెరగడం వంటి పరిణామాలు రంగంపై తీవ్ర ప్రభావం చూపాయని వివరించారు....ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు సమీక్షలు నిర్వహించి, కంపెనీలు రైతుల వద్ద ఉన్న పొగాకును కొనుగోలు చేయాలని ఆదేశించారని చెప్పారు.... టొబాకో బోర్డు వద్ద రైతుల నుంచి వసూలు చేసిన సుమారు రూ.750 కోట్ల సెస్ నిధుల నుంచి కిలోకు రూ.15 చొప్పున రైతులకు ఆర్థిక సాయం అందించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు....
తోతాపురి మామిడి ధరలు తగ్గిన సమయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కిలోకు రూ.4 ప్రోత్సాహక సాయం అందించి రైతులను ఆదుకుందని, ఇదే ప్రభుత్వ స్పందనకు నిదర్శనమని చైర్మన్ కప్పట్రాల భోజమ్మ పేర్కొన్నారు...
గొడ్డలి పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయ, ఆక్వా, పొగాకు సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.... ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. పొగాకు రైతుల సమావేశాల పేరుతో నిజమైన రైతులను కాకుండా వైసీపీ కార్యకర్తలకు కండువాలు కప్పి రైతులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భీమవరంలో జరిగిన ఆక్వా రైతుల ముఖాముఖి కార్యక్రమంలో కూడా డబ్బులు ఇచ్చి మహిళలు, వృద్ధులను తీసుకొచ్చి రైతుల సమావేశంగా ప్రచారం చేశారని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల జరిగిన రెండు ఘటనలను ప్రస్తావించిన మంత్రి, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు కుమారుడికి సంబంధించిన రోడ్డు ప్రమాదం కేసులో నిజానిజాలు వెలుగులోకి రావాల్సి ఉందని, ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుందని తెలిపారు... అలాగే మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం భూ



ఆక్రమణ ఆరోపణలపైనా చట్టబద్ధ చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు రైతుల నుంచి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి, రియల్ ఎస్టేట్ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు..... బాధితులను కాకుండా తప్పుచేసిన వారిని పరామర్శల పేరుతో ధర్మాన సోదరులు ర్యాలీలు చేయడం విడ్డురంగా ఉందన్నారు....తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమేనని, ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు... తాను ప్రభుత్వ భూములకు కాపలాదారుడిగా వ్యవహరిస్తానని, నిజాయితీగా పనిచేసినందుకే గతంలో ఎదురైన ఇబ్బందులను ఎదుర్కొని నిర్దోషిగా బయటకు వచ్చానని మంత్రి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో తప్పు చేసిన వారు సొంత కార్యకర్తలైనా చర్యలు తప్పవని, గుంటూరులో మహిళపై దాడి చేసిన టీడీపీ కార్యకర్తను అరెస్ట్ చేయడంతో పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. అయితే వైసీపీలో మాత్రం తప్పు చేసిన వారికి పదవులు ఇవ్వడం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు రాజకీయాల పేరుతో మోసపోకుండా వాస్తవాలను గుర్తించాలని, అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి సహకరించాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల భోజమ్మ పిలుపునిచ్చారు.

# 24న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి -యూ.ఎస్.ఎఫ్.ఐ

**నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి!**

**నంద్యాల, జూలై 22, (రిపబ్లిక్ న్యూస్):**
యూ.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నీట్ యూజీ పేపర్ లీకేజీ, నిర్వహణ వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. గత రెండు రోజులుగా దేశ రాజధాని ఢిల్లీ వీధులలో విద్యార్థుల పై జరిగిన దమనకాండ ను నిరసిస్తూ 24న ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు యూ.ఎస్.ఎఫ్.ఐ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు జై సింహా రెడ్డి నంద్యాల జిల్లా కార్యదర్శి సురేంద్రనాయక్ నాయకుడు దేవానంద్,సురేష్,పవన్,,నరేష్ శివ, పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డ ఎమ్మెల్యే ను కలిసిన ఆర్టీసీ యూనియన్ నాయకులు.

**ఆళ్లగడ్డ జులై 22 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ పట్టణం లోని ఆర్టీసీ యూనియన్ నాయకులు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను ఈ రోజు మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో లో వున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుక రావడం జరిగింది. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో కు మంజూరు ఐన ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేట్ సంస్థ వారికీ మైంటెనెన్సు ఇస్తున్నారని. అలా కాకుండా ఎలక్ట్రికల్ బస్సులుకు ఆర్టీసీ కి చెందిన డ్రైవర్ మరియు కండక్టర్ లను గవర్నమెంట్ తరుపున తీసుకోవాలి అని ఈ విషయం పై అసెంబ్లీ లో ప్రస్థావించాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు వినతి పత్రం అందించడం జరిగింది.



# ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కార్యాలయంలో నియోజక వర్గ స్థాయిక్యాలెండరు మీటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.

**ఆళ్లగడ్డ జులై 22 రిపబ్లిక్ న్యూస్.**
ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కార్యాలయం లో ఈ రోజు ఉదయం మండల కన్వీనర్లు, క్లస్టర్లు, భూత్ ఇంచార్జ్ లతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నియిజకవర్గ స్థాయి సమస్యలు మరియు అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుక రావాలని. గ్రామాలలో చేయాల్సిన అభివృద్ధి పనులు ఏమి వున్నాయో అవి ప్రాధాన్యత క్రమంలో ఒక క్యాలెండరు ఏర్పాటు చేసుకోవాలని వాటిని వీలైనంత తొందరగా పూర్తి చేయాలనీ. అధికారులతో కానీ, నిధుల సమస్య కానీఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకరావాలని. ఈ కార్యక్రమం అంతా ఈ నెల 27నుండి జరుగ బోయేడోర్ టు డోర్ కార్యక్రమం లోపల పూర్తి చేసుకోవాలి అని మండల కన్వీనర్లు, క్లస్టర్లు, బూత్ ఇంచార్జిలను కోరడం జరిగింది



# 3వ రోజుకు చేరిన దస్తా వేజు లేకరుల నిరసన దీక్ష.

## రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న దస్తవేజు లేకరులు.



**ఆళ్లగడ్డ జులై 22 రిపబ్లిక్ న్యూస్.**స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ప్రభుత్వం తీసుక వచ్చిన 396జీవో కు వ్యతిరేకంగా దస్తవేజు లేకరులు, స్టాంప్ వెండర్లు, డిటీపీ ఆపరేటరర్స్ మొదలు పెట్టిన నిరసన దీక్ష మూడవ రోజుకు చేరింది. దీక్షలో పాల్గొన్న దస్తవేజు లేకరులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొని వచ్చిన జీవో 396ను వెనక్కి తీసుకోవాలని, తమ కుటుంబాల కడుపు కొట్టద్దని, తాము ఈ వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నామని. తమకు ఇపుడు వేరే దారి లేదని తాము వేరే ఉద్యోగాలు వెతుకోవాలన్నా తమ ఉద్యోగ వయసు దాటిపోయిశీదని. కావున ప్రభుత్వం జీవో 396ను వెనక్కి తీసుకోని తమ కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన దీక్షలో మధు, ముస్తక్, జయరాముడు, హరి,రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న ఆడపిల్లల రక్షణ కోసం 1098 కు ఫోన్ చేయండి

## చిప్పగిరి ఎస్సై సి. వెంకట నరసింహులు





**చిప్పగిరి, జూలై, 22,( రిపబ్లిక్ న్యూస్)** ఆపదలో ఉన్న ఆడపిల్లల రక్షణ కోసం 1098 కు ఫోన్ చేయాలి అని చిప్పగిరి మండల ఎస్సై సి. వెంకట నరసింహులు తెలిపారు, బుధవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఎస్సై మాట్లాడుతూ పెరుగుతున్న డిజిటల్ లావాదేవీల తో పాటు సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని, ఆర్థిక నష్టాలు వ్యక్తిగత డేటా దొంగతనం వంటి మోసాలు బారిన పడకుండా ఉండాలంటే ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని నంబర్ల నుంచి ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చి మీ బ్యాంక్ అకౌంట్ వివరాలు లేదా ఆధార్ నెంబర్లు అడిగితే చెప్పరాదని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, బాల్య వివాహాలను అడ్డుకోవడానికి 1098కు ఫోన్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జవారిపల్లె ఎల్.సి. గేట్ 86 వద్ద రైల్వే అధికారులు, తల్లెం భరత్ కుమార్ రెడ్డి స్థల పరిశీలన





**రైల్వే కోడూరు జూలై 22 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు మండల పరిధిలోని బొజ్జవారిపల్లె గ్రామం సమీపంలో ఉన్న ఎల్ సి 86 రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన తర్వాత, అక్కడి నుండి వ్యవసాయ భూములకు మరియు రైల్వే నిర్వహణ ఆస్తులకు వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డి ఆర్ యు సి సి సభ్యులు, వైసిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సమస్య పరిష్కారానికై, వైఎస్సార్సీపీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు, గుంతకల్లు డిఆర్యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రైల్వే అధికారులు, సర్వేయర్లు కలిసి స్థల పరిశీలన నిర్వహించి, రోడ్డు ఏర్పాటుకు అవసరమైన హద్దులను గుర్తించారు.ఈ సందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ:వర్షాకాలంలో అండర్ బ్రిడ్జిలోకి నీరు చేరినప్పుడు, ఆ నీటిని తొలగించేందుకు అవసరమైన మిషన్లు మరియు ఇతర యంత్ర సామాగ్రిని తరలించడానికి రహదారి తప్పనిసరి అని తెలిపారు.రైతుల రాకపోకలకు మరియు రైల్వే నిర్వహణ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టే దిశగా ఈ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు.అనంతరం తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూకోడూరు పరిధిలోని పలు ప్రాంతాల్లో రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం వల్ల ప్రజలకు కొంతవరకు మేలు జరిగినప్పటికీ, పలు చోట్ల ప్రజలకు, రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న మాట వాస్తవమేనని ఎల్ సి 86 వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణంతో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు పడుతున్న అవస్థలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది ఇదే పద్యంలో అధికారులు ఘటనా స్థలంలో పర్యటించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు వి.ఎన్.ఎన్. వాసుదేవనాయుడు, పిడబ్ల్యుఓ ఖాదర్ భాషా, స్థానిక రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 24న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి -యూ.ఎస్.ఎఫ్.ఐ

**నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి!**



**నంద్యాల, జూలై 22, (రిపబ్లిక్ న్యూస్):** యూ.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నీట్ యూజీ పేపర్ లీకేజీ, నిర్వహణ వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. గత రెండు రోజులుగా దేశ రాజధాని ఢిల్లీ వీధులలో విద్యార్థుల పై జరిగిన దమనకాండ ను నిరసిస్తూ 24న ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు యూ.ఎస్.ఎఫ్.ఐ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు జై సింహా రెడ్డి నంద్యాల జిల్లా కార్యదర్శి సురేంద్రనాయక్ నాయకుడు దేవానంద్,సురేష్,పవన్,,నరేష్ శివ, పాల్గొన్నారు.

# అమెరికా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి

## రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

## టవర్‌క్లాక్ వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన




**అనంతపురం క్లాక్ టవర్, జూలై 22,(రిపబ్లిక్ న్యూస్):**అమెరికాతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం సమన్వయ సమితి పేర్కొంది. ఈ సందర్భంగాఒప్పంద వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం అనంతపురం టవర్‌క్లాక్ వద్ద రైతు, రైతు కూలీ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

**ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందులు**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమెరికా నుంచి పాలు, పాల ఉత్పత్తులు, మొక్కజొన్న, గోధుమలు, విత్తనాల దిగుమతులకు అవకాశం కల్పిస్తే దేశీయ రైతులు, పాడి పరిశ్రమపై ఆధారపడిన కోట్లాది కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ఉత్పత్తులపై అమెరికా అధిక సుంకాలు విధిస్తామని ప్రకటిస్తూనే, తమ ఉత్పత్తులకు భారత్‌లో సుంకాలు లేకుండా అనుమతించాలని కోరడం అన్యాయమన్నారు.ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాభావం, భూగర్భ జలాల తగ్గుదల, పంట దిగుబడుల నష్టం వంటి సమస్యలతో సతమతమవుతున్న సమయంలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలను రైతుల ఉద్యమాలతోనే ఉపసంహరించుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, రైతులకు నష్టం కలిగించే విధానాలను ఉపసంహరించుకోకపోతే అన్ని రైతు సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నాలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రాయుడు, పట్టణ పేదల సంఘం నాయకులు సంజప్ప, వీరనారప్ప, మున్నా నాగరాజు, ఐఎఫ్‌టీయూ నాయకుడు లక్ష్మీనారాయణ, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుడు మల్లికార్జున, సీపీఐ నాయకుడు చెన్నప్ప యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో కర్నూలును అగ్రస్థానంలో నిలబెట్టాలి

**: కొమ్మారెడ్డి పట్టాభిరామ్ -వ్యర్థాల నిర్వహణలో శాఖల సమన్వయం కీలకం**

**ప్రైవేటు సెప్టిక్ ట్యాంకులకు జీపీఎస్ తప్పనిసరి - గార్గేయపురంలో వేస్ట్ టు ఎనర్జీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 22)**

కర్నూలు నగరాన్ని స్వచ్ఛతలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పిలుపునిచ్చారు. నగరంలోని ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలో ఉన్న నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి మున్సిపల్, ప్రజారోగ్య, గ్రామీణ పారిశుద్ధ్య శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.సమీక్ష అనంతరం జొహరాపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను, గార్గేయపురం డంప్‌యార్డులో జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన, అక్కడ ఏర్పాటు చేయనున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ మరియు ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ప్రతిపాదిత స్థలాలను సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గార్గేయపురంలో నిర్మించనున్న ప్లాంట్ ద్వారా కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల పరిధిలోని 12 మున్సిపాలిటీల నుంచి వచ్చే వ్యర్థాలతో 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఇప్పటికే 15 ఎకరాల భూమిని కేటాయించామని, వచ్చే 18 నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా 9.5 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి రోజుకు 200 టన్నుల వ్యర్థాలను శుద్ధి చేసే సామర్థ్యంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తడి వ్యర్థాలను ఎరువుగా, పొడి వ్యర్థాలను రీసైక్లింగ్‌కు వినియోగించే విధంగా ఈ ప్లాంట్ పనిచేస్తుందని వివరించారు.

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న పట్టాభిరామ్, విధులకు హాజరయ్యే కార్మికులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో అల్పాహారం అందించే అంశంపై అక్షయపాత్ర సంస్థతో చర్చలు జరుగుతున్నట్లు తెలిపారు. అలాగే 'తల్లికి వందనం' పథకంలో పారిశుద్ధ్య కార్మికుల పిల్లలను కూడా చేర్చినట్లు వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు చేస్తున్న 2,000 ఈ–ఆటోల్లో కర్నూలు నగరానికి 91 ఈ–ఆటోలను ఆగస్టు 15లోపు దశలవారీగా అందజేస్తామని చెప్పారు. వీటి వినియోగానికి అవసరమైన చార్జింగ్, పార్కింగ్ సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఇటీవల నిర్వహించిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం విజయవంతంగా సాగిందని అభినందించిన ఆయన, కర్నూలు నగరపాలక సంస్థకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బయో మైనింగ్ ద్వారా ప్రాసెసింగ్ చేసిన లెగసీ వ్యర్థాలను ఆగస్టు 15లోపు సంబంధిత సంస్థలకు తరలించాలని సూచించారు.ప్రైవేటు సెప్టిక్ ట్యాంకుల ద్వారా సేకరించే వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారబోయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించిన ఆయన, అన్ని వాహనాలకు వెంటనే జీపీఎస్ పరికరాలు అమర్చాలని ఆదేశించారు. సేకరించిన వ్యర్థాలను తప్పనిసరిగా దేవనగర్ ఎస్‌టీపీ వద్దనే డంపింగ్ చేయాలని స్పష్టం చేశారు.

కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి మేరకు నగరంలో చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మూడు కొత్త కంపాక్టర్లను మంజూరు చేస్తున్నట్లు పట్టాభిరామ్ ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య శాఖ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి రైతులకు కనీస మద్దతు ధర 18 రూపాయలు






## జాయింట్ కలెక్టర్ ప్రకటన

**రైల్వే కోడూరు జూలై 22 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వేకోడూరులో బొప్పాయి రైతులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ గోవిందుల రాజు బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కనీసం 18 రూపాయలు ఉండాలని ప్రకటించారు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని బొప్పాయి రైతులు 25 వేల ఎకరాలలో సాగు చేస్తున్నారని, 25 రూపాయలుగా ఉన్న ధర, వారం రోజుల్లో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన సెట్లు, స్థానిక దళారులు, సిండికేట్ అయ్యి పది రూపాయలు పైగా తగ్గించి, 14 రూపాయలు ప్రకటించడంతో, సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, బొప్పాయి రైతులు, సమ్మెకు పిలుపు ఇచ్చారు. 90 శాతం సమ్మె విజయవంతమైంది, బొప్పాయి బండ్లు లారీలు పెట్టనీయకుండా రైతులు తెల్లవారుజామున, రోడ్డుపైకి వచ్చి అడ్డుకున్నారు. కాయలకు చుట్టే న్యూస్ పేపర్లు రోడ్డుపైన వేసి తగలబెట్టి నిరసన తెలిపారు. సీఎంఈఓ ఆఫీస్ నుండి ప్రభుత్వం స్పందించి తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జాయింట్ కలెక్టర్ గోవిందరాజులు, కోడూరు తాసిల్దారు ఆఫీసులో 12 గంటలకి సమావేశం ఏర్పాటు చేశారు.

రైతు సంఘ నాయకులు, రైతులు, దళారులు, అధికారులతో ఎమ్మార్వో అమరేందర్ అధ్యక్షతన, సమావేశం ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా, కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, హాజరయ్యారు. రైతులు రైతు సంఘ నాయకులు,ఈ సమావేశంలో, రైతులుకు జరుగుతున్న మోసాలు అన్యాయంపై, జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సిఐటియు నాయకులు, సిహెచ్ చంద్రశేఖర్. మాట్లాడుతూ,గత మూడు సంవత్సరాలుగా, సెట్లు, దళారులు, సిండికేట్ అయ్యి , బొప్పాయి కి ధర తగ్గిస్తున్నారని, ప్రతిరోజు రోజు మార్చి రోజు రెండు రూపాయలు తగ్గిస్తున్నారని, వారి పైన ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం, లైసెన్స్ విధానం లేకపోవడం, విచ్చలవిడిగా రైతులని మోసం చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గత ఏడాది రైతుల పోరాట ఫలితంగా, నిలకడగా తొమ్మిది రూపాయలు కొనసాగించాలని అన్నమయ్య కలెక్టర్ నిర్ణయించారని గుర్తు చేశారు. ప్రస్తుత ఏడాది, బొప్పాయి విత్తనం, మొలకలు, దళారులపై ఆధారపడాల్సి వచ్చిందని, నాసిరకం మొలకలు ఇవ్వడంతో, పంట దిగుబడే తగ్గిందన్నారు, గతంలో మొలక10, రూపాయలతో కొనుగోలు చేస్తే, నేడు ఒక్కొక్క మొలక 35 రూపాయలతో కొనుగోలు చేస్తారని, ఎరువులు , మందులు, దుక్కెలు, కూలీలు, ట్రాన్స్పోర్ట్ ఖర్చులు, విపరీతంగా పెరిగి, రైతుపెట్టిన పెట్టుబడి రావడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. టన్నుకి 100 కేజీలు, పోరాటం తర్వాత,కొందరు 50 కేజీలు సూటు పేరుతో, అదనపు కేజీలు తీసుకుంటున్నారని, రైతులను దోపిడి చేయడమే అని చెప్పారు. నర్సరీలు, లైసెన్స్ లేకుండా నడుపుతున్నారని, బిల్లు ఇవ్వడం లేదని తెలిపారు. సుబ్బరాజు రైతు, రైతులకు జరుగుతున్న అన్యాయం సమగ్రంగా వివరించారు. గిరి రైతు, వెంకటరమణ రైతు, హరి కౌవులురైతు, తమకు, రైతులకు ఎట్ల అన్యాయం జరుగుతుందో వివరించారు, దళారులు, బాల, రమేష్ బాబు, మాట్లాడుతూ, 16 రూపాయలు రైతులకు ఇస్తామని చెప్పగా, జాయింట్ కలెక్టర్ అంగీకరించలేదు . కనీసం 20 రూపాయలు ఇవ్వాలని రైతు కార్మిక సంఘ నాయకులు ప్రతిపాదించగా, జాయింట్కలెక్టర్ స్పందించి, 18 రూపాయలు ధర కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లో తగ్గించకూడదని ఇది కలెక్టర్ చెప్పి పంపిన నిర్ణయం అని చెప్పారు. దీనికంటే తక్కువ ఇస్తే, పుల్లంపేట నందలూరు చెక్ పోస్టుల వద్ద, బండ్లు నిలిపి పక్కన పెట్టబడుతుందని, చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. నందలూరు మార్కెటింగ్ అధికారుల ను ఆదేశించారు. ధర నిలకడగా కొనసాగడానికి, రెవెన్యూ,, ఆర్టికల్చర్, మార్కెటింగ్, అధికారులు తో పాటు, సెట్లు, దళారులు, రైతు నాయకులతో, కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల తరపున ప్రభుత్వం ఉంటుందని కలెక్టర్ చెప్పారు. సమావేశానికి సెట్లు అమ్మకం దార్లు గైరహాజరయ్యారు. తిరిగి వారితో మాట్లాడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, రాష్ట్ర కమిటీ సభ్యులు, పందికాళ్ళ మణి, మార్కెటింగ్ ఏడి, సురేంద్రబాబు,సీఐ, చంద్రశేఖర్,ఎస్సై, ప్రసాద్ రెడ్డి, ఆర్టికల్చర్ అధికారులు భాస్కర్, మార్కెటింగ్ చైర్మన్, దళారులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోక్సో చట్టం సైబర్ నేరాలు మహిళల భద్రతపై అవగాహన సదస్సు.

**రైల్వే కోడూరు జూలై 22 రిపబ్లిక్ న్యూస్.**

పుల్లంపేట మండలం కేతరాజుపల్లిలో కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ భద్రత, పోక్సో చట్టం, బాల్య వివాహాలపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలపై,గృహహింస, వేధింపులు అఘాయిత్యాలు వంటి ఘటనలు ఎదురైతే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని తెలియజేశారు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,



సందేశాలు, అనుమానాస్పద మెసేజ్ లు,లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయరాదని హెచ్చరించారు.

పోక్సో చట్టం ప్రకారం బాలబాలికలపై లైంగిక వేధింపులు తీవ్రమైన నేరమని దీనిని ఏట్టి పరిస్థితుల్లో క్షమించేది లేదని ఆయన పేర్కొంటూ, పిల్లల భద్రత విషయంలో స్కూల్ దగ్గర ఉపాధ్యాయులు, ఇంటిదగ్గర,పరిసర ప్రాంతాల్లోతల్లిదండ్రులు, మన పిల్లలు అని గ్రామస్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రజలు వాటిని స్వచ్ఛందంగా నిరోధించుకోవాలని ఎక్కడైనా అలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు వివరించారు.

గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మహిళలు, చిన్నారుల భద్రత కోసం ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**కర్నూలులో పికిల్ బాల్ కోర్ట్ ప్రారంభం -రూ.2.5 కోట్లతో అవుట్‌డోర్ స్టేడియం అభివృద్ధి పనులు**

**ప్రపంచస్థాయి సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం: మంత్రి టీజీ భరత్**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 22)**
రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. కర్నూలు నగరంలోని అవుట్‌డోర్ స్టేడియంలో నూతనంగా నిర్మించిన పికిల్ బాల్ కోర్ట్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అవుట్‌డోర్ స్టేడియం అభివృద్ధికి రూ.2.5 కోట్లతో సింథటిక్ వాకింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్ట్ నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కర్నూలులో క్రీడాకారులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

అవుట్‌డోర్ స్టేడియంలో మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైతే ప్రత్యేక నిధులు సమకూర్చి స్టేడియాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి మంచి చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు మన్సూర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, డీఎస్‌డీవో భూపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత ఆదాయ లక్ష్యాల సాధనే జిల్లా ఆర్థికాభివృద్ధికి కీలకం

**రెవెన్యూ వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి...**

**అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, జూలై 22 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో వివిధ శాఖలకు ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి జిల్లాను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా, ఆర్టీసీ, లీగల్ మెట్రాలజీ తదితర శాఖల ఆదాయ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను ప్రతి శాఖ బాధ్యతాయుతంగా సాధించేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడిన శాఖలు ప్రత్యేక దృష్టి సారించి ఆదాయ వృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మైనింగ్ శాఖకు 2026 -27 ఆర్థిక సంవత్సరానికి మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా రూ.279 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. తొలి త్రైమాసికంలో రూ.55.90 కోట్ల ఆదాయం లభించగా, రెండో త్రైమాసికానికి రూ.58.50 కోట్ల లక్ష్యం కేటాయించిన నేపథ్యంలో ఇప్పటివరకు రూ.19.54 కోట్ల ఆదాయం సమకూరిందని కోరుకుంటూ లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఎక్సైజ్ శాఖకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.1,189 కోట్ల వార్షిక లక్ష్యం నిర్దేశించగా, తొలి త్రైమాసిక లక్ష్యం రూ.261.81 కోట్లకు గాను రూ.285.97 కోట్ల ఆదాయం సాధించి 9.2 శాతం వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. అదే సమయంలో నవోదయం - 2.0 కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖకు రూ.440 కోట్ల వార్షిక లక్ష్యం ఉండగా, జూన్ వరకు రూ.109 కోట్ల లక్ష్యానికి గాను రూ.109.98 కోట్ల ఆదాయం సాధించడం అభినందనీయమన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో నెలకు రూ.15 వేలకుపైగా వేతనం పొందుతున్న ఉపాధ్యాయుల వివరాలను వెంటనే అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. రవాణా శాఖకు 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి రూ.150.90 కోట్ల వార్షిక లక్ష్యం నిర్దేశించగా, తొలి త్రైమాసిక లక్ష్యం రూ.38.07 కోట్లకు గాను ఇప్పటివరకు రూ.35.15 కోట్ల ఆదాయం సమకూరిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖకు రూ.256.15 కోట్ల వార్షిక లక్ష్యం ఉండగా, తొలి త్రైమాసిక లక్ష్యం రూ.76.98 కోట్లకు గాను రూ.69.68 కోట్ల ఆదాయం సాధించి రాష్ట్రంలో 10వ స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టీసీకి 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.77.42 కోట్ల ఆదాయ లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే రూ.78.63 కోట్ల ఆదాయం సాధించి లక్ష్యాన్ని అధిగమించినట్లు తెలిపారు. అన్ని శాఖలు సమిష్టి కృషితో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించి జిల్లాను ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఆస్పరిలో జూలై 25న 'సంజీవని' కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం

**హెలిప్యాడ్, సభా వేదిక, పీహెచ్‌సీ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డా. ఏ.సిరి**

**ఆరోగ్య రథం, సేఫ్ మదర్‌హుడ్ కార్యక్రమాలపై సీఎం ప్రత్యేక దృష్టి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 22)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సంజీవని' కార్యక్రమాన్ని ఈ నెల 25న కర్నూలు జిల్లా ఆస్పరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆస్పరిలో పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు.

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి కలెక్టర్ హెలిప్యాడ్, బహిరంగ సభా వేదిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), పార్కింగ్ స్థలాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ముందుగా ఆస్పరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజా వేదికలో పాల్గొని, పార్టీ క్యాడర్ సమావేశానికి హాజరవుతారని వివరించారు.

పీహెచ్‌సీలో రోగుల నమోదు విధానం, వైద్య సేవల నిర్వహణ, వైద్యుల కన్సల్టేషన్, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న "సేఫ్ మదర్‌హుడ్" కార్యక్రమాన్ని కూడా ఆయన సమీక్షించనున్నారని చెప్పారు.

గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం వరకు, ప్రసవానంతరం కూడా తల్లి ఆరోగ్యం, భద్రత, పోషకాహారం, మానసిక ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణులు, వారి కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోనున్నారని తెలిపారు.

ప్రసవానంతరం తల్లుల్లో కనిపించే పోస్ట్ నాటల్ డిప్రెషన్ సమస్యలపై అవగాహన, తల్లికి అవసరమైన పోషకాహారం, శిశువులకు సకాలంలో టీకాలు, ఆరోగ్య సంరక్షణ అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అలాగే శిశు సంరక్షణలో తండ్రి పాత్రను బలోపేతం చేసే "షేర్డ్ పేరెంటింగ్" భావనను కూడా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో "ఆరోగ్య రథం" కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు.

పరిశీలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణికి అభినందనలు



**నంద్యాల క్రైం, జూలై 22, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె. కళ్యాణిని నంద్యాల అర్బన్ హెల్త్ సెక్రటరీల యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మావతి ఆధ్వర్యంలో హెల్త్ సెక్రటరీలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణలో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణి మాట్లాడుతూ, పట్టణ పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణలో హెల్త్ సెక్రటరీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పద్మావతి, యూనియన్ సభ్యులు, హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# హజ్-2027 యాత్ర దరఖాస్తుకు రేపు ఆఖరి రోజు

**ఏపీ నుంచి దరఖాస్తు చేసుకున్న 2421మంది హాజీలు -388 మంది"షార్ట్" ఆప్షన్ ఎంపిక**

**విజయవాడ ఎంబార్కేషన్ ఎంచుకున్న 517 మంది యాత్రికులు**

**రూ.లక్ష ఆర్థిక సాయంతో "విజయవాడ" కు పెరిగిన సంఖ్య**

**గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి**



**అమరావతి,జులై 22( రిపబ్లిక్ న్యూస్) :**
పవిత్ర మక్కా యాత్ర హజ్ -2027 కు దరఖాస్తు చేసుకునేందుకు గడువు రేపటితో ముగియనున్నది. కేంద్ర హజ్ కమిటీ పెంచిన నాలుగు రోజుల గడువు శుక్రవారం(24 వ తేది )అర్ధరాత్రికి ముగుస్తుండడంతో హజ్ యాత్ర చేయాలనుకునే వారు గడువు ముగిసేలోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి చేశారు. హాజీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పవిత్ర మక్కా యాత్ర హజ్ -2027కు ఇప్పటివరకు (బుధవారం)2421 మంది యాత్రికులు ఆన్ లైన్ ద్వారా తమ తమ పూర్తి వివరాలతో కేంద్ర హజ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన "షార్ట్ హజ్" ఆప్షన్ ద్వారా కుదించబడిన 20 రోజుల హజ్ యాత్ర కోసం 388 మంది హాజీలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చే ప్రయాణికులందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న రూ. లక్ష ఆర్థిక సాయం కు విశేష స్పందన లభిస్తున్నదని అన్నారు. హజ్ -2026 యాత్రలో గన్నవరం విమానాశ్రయం నుంచివెళ్లి విజయవంతంగా హజ్ యాత్ర పూర్తి చేసి వచ్చిన 331 మంది ప్రయాణికుల కు రూ. 3.31 కోట్లు మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు.ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్న క్రమంలో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చే వారి సంఖ్య కూడా పెరిగిందన్నారు. హజ్ -2027 యాత్ర కోసం 517 మంది యాత్రికులు విజయవాడకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కేంద్ర హజ్ కమిటీ నిర్ణయం మేరకు పొడిగించబడిన హజ్ యాత్ర దరఖాస్తు గడువును మక్కా యాత్ర చేయాలనుకునే వారంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గడువులోగా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని, విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి కూటమి ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయం పొందాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.

# ఏ హోదాలో పని చేసినా ప్రత్యేకత చాటుకోవాలి

**జెడ్పీ డిప్యూటీ సీఈఓ కృష్ణమూర్తి**



**అనంతపురం జెడ్పీ, జూలై 22,(రిపబ్లిక్ న్యూస్):**
ఏ హోదాలో పని చేసినా అంకితభావం, చిత్తశుద్ధితో చేసి, ప్రత్యేకత చాటుకున్నపుడే గుర్తింపు వస్తుందని ఉమ్మడి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ కృష్ణమూర్తి అన్నారు. డిప్యూటీ సీఈఓగా బుధవారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టిన ఆయన.. సమావేశ మందిరంలో జెడ్పీ ఉద్యోగులతో సమావేశమయ్యారు. ముందుగా ఉద్యోగులు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలను అందరికీ వివరించారు. ఎక్కడ పని చేసినా మనస్సు పెట్టి పని చేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందినట్లు పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పటికీ పని చేస్తున్నట్లు తెలిపారు. మనం చేస్తున్న ఉద్యోగం ఏదైనా.. నిబద్ధతతో చేయాలని, అప్పుడే మనకు గుర్తింపు వస్తుందని, వృత్తిలోనూ ఎదుగుదల ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం డిప్యూటీ సీఈఓ కృష్ణమూర్తి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు జెడ్పీ ఉద్యోగులు పూలమాలలు, పుష్పగుచ్ఛలతో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేము ఏ కంపెనీకి పొలాలు ఇవ్వం

**ఓర్వకల్లు తాసిల్దార్ కి మేము మా పొలాలు ఏ కంపెనీలకు ఇవ్వము మా కడుపులు కొట్టకండి**

**పొలం పండించుకొని మేము జీవనం సాగిస్తున్నాం మా కడుపులో కొట్టకండి -మీది వేముల గ్రామ రైతులు**





**ఓర్వకల్లు ప్రతినిధి జులై 22(రిపబ్లిక్ న్యూస్)**
మీది వేముల గ్రామ రైతులు మా పొలాలు ప్రాణాలు పోయిన ఇచ్చే ప్రసక్తి లేదు అని తేల్చి చెప్పిన రైతులు,
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామంలో ఓర్వకల్లు మండల తాసిల్దార్ విద్యాసాగర్ తో మీదివేముల గ్రామస్తులు రైతులు పొలాలు ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులతో తేల్చి చెప్పారు, మా పొలాలు తీసుకోవాలంటే మా గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి పురుగుల మందు విషయం ఇచ్చి మేము చనిపోయిన తర్వాత మా పొలాలు తీసుకోవాలని అధికారులకు చెప్పిన గ్రామస్తులు రైతులు పొలాలు లేకుంటే మేము ఎలా బతకాలి అని రైతులు మహిళలు నివసిస్తున్న గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఆవేదన చెందుతున్నారు, ఈ విషయం అధికారులకు తెలియడం లేదు మా బాధలను పట్టించుకునే వాళ్లు లేరు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం మా గ్రామంలో ఎవరు కూడా పొలాలు ఇవ్వడం లేదు, కాబట్టి మా గ్రామంలోకి ఏ పరిశ్రమ కూడా మాకు అవసరం లేదు అని రైతులు చెబుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత అధికారులు మా గ్రామం పై మాపై మా పొలాలపై మా బ్రతుకులు మేము బతుకుతాము ఏ ఫ్యాక్టరీ కూడా మా గ్రామంలో పొలం ఇవ్వడానికి రైతులు సిద్ధంగా లేము అని చెప్పిన రైతులు, అధికారులకు మా బాధలు ఎందుకు అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు, ఏ కంపెనీలకు మా పొలాలు మేము ఇవ్వము అన్న రైతులు, పొలం పండించుకుని బ్రతుకుతున్నాం మా పొట్టలు కొట్టకండి ప్రభుత్వ అధికారులు మా గ్రామంలో ఇప్పటికే వచ్చిన కంపెనీ లో చాలు మా పొలాల్లో ఏ కంపెనీలు వద్దు మా పొలం మేము పండించుకొని బ్రతుకుతాం అన్న రైతులు

## మూడు నెలలుగా వీధిలైట్లులేక చీకట్లో తిరుగుడు పల్లె దళితవాడ ప్రజలు



**రైల్వే కోడూరు జూలై 22 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం ఎర్రగుంటకోట పంచాయతీ పరిధిలోని తిరుగుడుపల్లి దళితవాడలో మూడు నెలలుగా వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు బుధవారం మండల ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ, వీధిలైట్లు పనిచేయకపోవడంతో గ్రామస్థులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. దీంతో మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేయగా, వెంటనే స్పందించిన ఎంపీడీవో సంబంధిత అధికారులకు సమాచారమిచ్చి త్వరలోనే వీధిలైట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే, దళితవాడలో వెంటనే వీధిలైట్ల సదుపాయం కల్పించకపోతే గ్రామ ప్రజలను కలుపుకొని మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని సీపీఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల పార్టీ కార్యదర్శి చింతలపూరి నాగమ్మ, డీహెచ్‌పీఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షుడు దార్ల నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నీట్ పేపర్ లీక్‌పై బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని వైఎస్సార్సీపీ యూత్ డిమాండ్



**అనంతపురం/గుంతకల్, జూలై 22: (రిపబ్లిక్ న్యూస్)** నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని వైఎస్సార్సీపీ యువజన విభాగం గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే, గుంతకల్లు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైవీఆర్ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్సీపీ యువజన విభాగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ ఢిల్లీలోని జనతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువతపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం తగదన్నారు. నీట్ పేపర్ లీక్ ఘటనతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు బోయ మనోజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బోయ ప్రశాంత్, పట్టణ కార్యదర్శులు కురువ అనిల్‌కుమార్, షేక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిధ్వనించిన రుద్రవీణ

**ఉద్యమ కవికి అక్షరాంజలి**
**శ్రీ కళాపీఠం చైర్‌పర్సన్ ఉమాదేవి**
**"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"**
**ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత కవి దాశరథి**
**ప్రజా కవి దాశరథి 101వ జయంతి వేడుకలు**
**ఒంటెద్దు రామలింగారెడ్డి రచనా పుస్తకావిష్కరణ**



**అనంతపురం సాహిత్యం, జూలై 22,( రిపబ్లిక్ న్యూస్):**
అన్నార్తులు, అనాథలుండని సమ సమాజాన్ని కాంక్షించిన సామ్యవాది. రుద్రవీణతో తెలంగాణను తట్టి లేపిన ప్రగతిశీలి. అద్భుతమైన పాటలతో తెలుగు సినీ సాహిత్యంపై తనదైన ముద్ర వేసిన గీత రచయిత. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని సగర్వంగా ఎలుగెత్తి చాటిన దాశరథి కృష్ణమాచార్యుల జయంతి నేడు.
*'ఆ చల్లని సముద్ర గర్భం.. దాచిన బడబానలమెంతో..*
*ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో'..*

**అభ్యుదయకవి, కళాప్రపూర్ణ పదునైన గేయ రచనలు**
ప్రతిధ్వనించిన రుద్రవీణ మహాకవి దాశరథి అని శ్రీ కళాపీఠం చైర్‌పర్సన్ ఉమాదేవి అన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ కవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అక్షరాంజలి అర్పించారు. మహాకవి, తెలంగాణ వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్యుల 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీ కళాపీఠం, తెలుగు భారతి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల కామర్స్ సెమినార్ హాల్‌లో జరిగాయి. శ్రీ కళాపీఠం చైర్‌పర్సన్ ఉమాదేవి ఆధ్వర్యంలో తెలుగు భారతి అధ్యక్షుడు డాక్టర్ అంకె శ్రీనివాసులు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖుల ప్రసంగాలతో పాటు ప్రత్యేక కవి సమ్మేళనం సాహితీప్రియులను ఆత్మీయంగా ఆకట్టుకుంది.



**నేటి యువత దాశరథి ఆదర్శాలను అనుసరించాలి**
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఉమాదేవి మాట్లాడుతూ దాశరథి సాహిత్యం సమాజ చైతన్యానికి దిక్సూచిగా నిలిచిందని, అక్షరాన్ని ఆయుధంగా మలిచి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించిన మహాకవిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. నేటి యువత దాశరథి ఆదర్శాలను అనుసరించాలని ఉమాదేవి పిలుపునిచ్చారు.

**నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేక రచనలు**
డాక్టర్ అంకె శ్రీనివాసులు మాట్లాడుతూ "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అని నినదించిన దాశరథి ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత కవిగా గుర్తుండిపోతారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనపై తన కలంతో తిరుగుబాటు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం చివరి ఆస్థాన కవి దాశరథి అని, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు, రాష్ట్ర సాహిత్య అవార్డులు అందుకున్నారని చెప్పారు.

**డాక్టరేట్ పొందిన కవి పూజారి ఈరన్నకు ఘన సత్కారం**
కవిత్వంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన మహాకవి దాశరథి జీవిత విశేషాలు, సాహిత్య సేవలను డాక్టర్ తూముచెర్ల రాజారామ్, జేఎల్ మురళి, డాక్టర్ జి.ఎల్. ప్రసాద్ తదితరులు వినమ్రంగా వివరించారు. అనంతరం పద్యకవి ఒంటెద్దు రామలింగారెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. డాక్టరేట్ పొందిన ప్రముఖ కవి పూజారి ఈరన్నను ఘనంగా సత్కరించారు. కవి సమ్మేళనంలో జెట్టి జయరామ్, యాడికి సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ జూటూరు షరీఫ్, గుడిపాటి సూర్యం, డాక్టర్ ఏ.ఏ.





నాగేంద్ర, మధుర, ఒంటెద్దు రామలింగారెడ్డి, లీలా మనోహర్, తరిమెల అమర్నాథ్ రెడ్డి, నాగవేణి, రాధారమణి తదితరులు దాశరథి స్ఫూర్తిని ప్రతిబింబించే కవితలను వినిపించారు. కార్యక్రమంలో సాహితీప్రియులు, విద్యార్థులు, కళాపీఠం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికలు అప్రమత్తంగా ఉండాలి.. చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో డ్రగ్స్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**అనంతపురం/గుత్తి, జూలై 22: (రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థినులు చదువుతో పాటు సమాజంలో ఎదురయ్యే వివిధ ప్రమాదాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని గుత్తి సీఐ రామారావు సూచించారు. గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్)లో బుధవారం డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ, మహిళల భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐ రామారావు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, అనుమానాస్పద లింకులు తెరవడం, ఓటీపీలు లేదా బ్యాంకు వివరాలు చెప్పడం వంటి చర్యల వల్ల సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే





పోలీసులను సంప్రదించాలని సూచించారు.

**మత్తు పదార్థాలు యువత భవిష్యత్ నాశనం**
డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటికి దూరంగా ఉండటమే కాకుండా ఎక్కడైనా వాటి వినియోగం లేదా విక్రయం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వివరించారు.

**బాల్య వివాహం చట్టారీత్యా నేరం**
బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సీఐ రామారావు పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన స్త్రీ రక్షణ యాప్ వినియోగంపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆ యాప్ ద్వారా తక్షణమే పోలీసుల సహాయం పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుంకన్న ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# నెరవేరిన "పరిటాల రవీంద్రుడు"ని కల

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**
**అట్టహాసంగా గురుకుల బాలికల కళాశాల ప్రారంభం**
**ప్రారంభించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**జగన్ రెడ్డి "రంగుల రెడ్డి" గా మారి**
**విద్య, బిసి సంక్షేమ శాఖలను నిర్వీర్యం చేశారన్న సవిత**
**పరిటాల ఘాట్ ను సందర్శించిన మంత్రి సవిత**







**అనంతపురం / రాప్తాడు సంక్షేమం, జూలై 22,(రిపబ్లిక్ న్యూస్):**
రామగిరి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం... మాజీ మంత్రి పరిటాల రవీంద్రుని కల అయిన నసనకోట ఎంజెపి గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రారంభమైంది. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఈ కళాశాలను ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎంజేపీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి మంత్రి కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారు, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ పిల్లలతో ఆత్మీయంగా ఫోటోలు తీయించుకున్నారు. పాఠశాలలోని హైస్కూల్, జూనియర్ కళాశాలకు చెందిన 680 మంది విద్యార్థినులకు స్పోర్ట్స్ మెటీరియల్, యూనిఫాం, ట్రాక్స్ షూస్ తో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. స్థానికులు పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలకు కూడా జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలను నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు దీనిపై మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు.

**నసనకోట ప్రాంతంలో గురుకుల పాఠశాల ఏర్పాటు**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వెనుకబడిన రామగిరి ప్రాంతంలో చాలామంది పిల్లలకు సరైన విద్యా సౌకర్యాలు లేక నిరక్షరాస్యులుగా ఉన్న పరిస్థితిని ఆ రోజుల్లో పరిటాల రవి గమనించారన్నారు. అందుకే ఈ ప్రాంతంలో గురుకుల పాఠశాలలను తీసుకురావాలని ఆయన తపించారన్నారు. పేరూరులో బాలుర గురుకుల పాఠశాల ఏర్పాటు చేయించారన్నారు. ఆ తర్వాత నసనకోట ప్రాంతంలో బాలికల కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారన్నారు. అయితే అనుకోకుండా పరిటాల రవి మరణం తర్వాత అది మరుగున పడిందన్నారు. పరిటాల రవి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో మరోసారి ఆ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఇక్కడ ఎంజెపి గురుకుల పాఠశాల మంజూరు చేయించారన్నారు. ఇక్కడ పది ఎకరాల స్థలాన్ని కూడా కొనుగోలు చేశామని అన్నారు. ఈరోజు ఇది రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఇదే పాఠశాలలో 10వ తరగతి తర్వాత చాలామంది విద్యార్థులు చదువు మానేస్తున్నారన్న విషయాన్ని గమనించామన్నారు. ఇక్కడే బాలికల జూనియర్ కళాశాల ఉంటే ఇంటర్మీడియట్ వరకు చదువుకునే అవకాశం ఉంటుందని.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. గత ఆగస్టు 15లోగానే ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాల్సి ఉండేదని.. అయితే కొన్ని కారణాలవల్ల అది జాప్యం జరిగిందన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కృషి వలన జూనియర్ కళాశాల మంజూరైందన్నారు. వారికి ఎప్పటికీ ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు. దీంతో పాటు మరికొన్ని కళాశాలలు పాఠశాలలు నిర్మించాల్సి ఉందని మంత్రి సవితకు విజ్ఞప్తి చేశారు.

**పెండింగ్లో ఉన్న భవనాలన్నీ పూర్తి చేస్తున్నాం**

మంత్రి సవిత మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత అంటే ధైర్యం, పోరాటం, మంచితనం, రాజకీయం అని కొనియాడారు. ఎమ్మెల్యే సునీత కృషి వలనే ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు అయిందని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం రామగిరిలో బాలికల గురుకుల కళాశాల ఏర్పాటు చేశామన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి రంగుల రెడ్డి గా మారి విద్యాశాఖను బీసీ సంక్షేమ శాఖను అస్తవ్యస్తం చేశారని విమర్శలు చేశారు. చివరికి పిల్లల డైట్ చార్జీలు కూడా పెండింగ్ లో పెట్టి పోయారన్నారు. ఎక్కడికక్కడ పాఠశాల, వసతి గృహాల భవనాలు పెండింగ్ లో పెట్టి పోయారన్నారు. కూటమి వచ్చాక రాయలసీమలో ఐదు, ఉత్తరాంధ్రలో ఐదు గురుకుల కళాశాలలు మంజూరు చేశామని.. త్వరలో పులివెందులలో కూడా గురుకుల పాఠశాల ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. ఓవైపు బీసీ సంక్షేమ శాఖ తరపున పెండింగ్లో ఉన్న భవనాలన్నీ పూర్తి చేస్తున్నామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవ వల్ల ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతోందన్నారు. రాష్ట్రంలో 67 లక్షల మందికి 10వేల 120 కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇంత మంచి చేస్తున్నప్పుడు వారు క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం వెంకటాపురంలో పరిటాల రవీంద్ర ఘాట్ ను సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది..



# ధర్మగ్రంథాలతో భూపతిపూర్ శ్రీ లక్ష్మినారసింహా స్వామి వారి రెండవ గిరిప్రదక్షిణ...

**ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ నిర్వహణ అర్చకులు కాకుస్తం వెంకటరమణాచార్యులు, కాకుస్తం వెంకటకృష్ణమాచార్యులు**

**గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు భక్తబృందం...**







**రాయికల్ మండలం జులై 22( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గల గుట్టపై స్వయంభూ గా వెలిసి భక్తుల కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చుతున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి అవతార తిరునక్షత్రం సందర్భంగా బుధవారం భక్తులు గోవింద నామాలతో, జై శ్రీరామ్ నినాదాలతో గిరిప్రదక్షిణ చేసారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులైన గ్రామ వాస్తవ్యులు గోనె రాములు యాదవ్, భక్తులు కలిసి ధర్మగ్రంథాలను తలపై ఎత్తుకుని శ్రీ లక్ష్మినారసింహ స్వామి వారి గుట్ట చుట్టు రెండవ గిరిప్రదక్షిణ చేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటరమణాచార్యులు, కాకుస్తం వెంకటకృష్ణమాచార్యులు మాట్లాడుతూ భక్తుల అభీష్టం మేరకు ప్రతి నెలకు ఒక సారి వచ్చే స్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ చేపట్టాలని నిర్ణయించామని, భగవత్ కార్యాన్ని భగవంతుడే చేయించుకుంటున్నాడని అన్నారు.



గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రారంభైన నుండి ప్రతీసారి పాల్గొనడం ద్వారా స్వగ్రామమైన భూపతిపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ కూడా చేపట్టాలనే సంకల్పం రావడంతో దేవుడి అనుగ్రహం తో తేది:25/06/2026 న పరాభవనామ సంవత్సరం జ్యేష్ఠ శుక్లపక్షం స్వాతి నక్షత్రం రోజు భక్తులతో కలిసి మొదటి గిరిప్రదక్షిణ చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతతో సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. వచ్చే ఆగష్టు-19 బుధవారం స్వాతి నక్షత్రం సందర్భంగా మూడవ గిరిప్రదక్షిణ కలదని కావున భక్తులు తరలివచ్చి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి అనుగ్రహం పొందాలని అర్చకులు కోరారు.

# విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..

**చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు**

**మల్లాపూర్ జులై 22: (రిపబ్లిక్ న్యూస్)**

విద్యార్థి, విద్యార్థినులు చదువుతో పాటు సమాజంలో ఎదురయ్యే వివిధ ప్రమాదాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని మల్లాపూర్ ఎస్ఐ అనిల్ కుమార్ సూచించారు. రేగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ, మహిళల భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, అనుమానాస్పద లింకులు తెరవడం, ఓటీపీలు లేదా బ్యాంకు వివరాలు చెప్పడం వంటి చర్యల వల్ల సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.




**మత్తు పదార్థాలతో యువత భవిష్యత్ నాశనం**

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటికి దూరంగా ఉండటమే కాకుండా ఎక్కడైనా వాటి వినియోగం లేదా విక్రయం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత



లక్ష్యాలను సాధించాలని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, వార్డు సభ్యులు కలసాని రాజన్న, కత్తి నరేష్జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు రాజన్న, శ్రీదేవి, జనార్ధన్, రమేష్ కుమార్, గీతా దేవి మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుశంకర్ పాల్గొన్నారు.

# మీరు గాంధీ భవన్ ముట్టడిస్తే మేము బీజేపీ ఆఫీస్ ముట్టడిస్తాం

**రాహుల్ గాంధీ చెప్పినట్లు ప్రధాని మోడీ దేశ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి -జగ్గారెడ్డి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కౌంటర్**









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు డిల్లీ లో ప్రధాని నివాసం ముందు ధర్నా చేసి దేశ ప్రజల మనోభావాలను కించ పరచారని, అందుకు ప్రతిగా గాంధీ భవన్ ను ముట్టడిస్తామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు వ్యాఖ్యలపై టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థుల పై విచక్షణా రహితంగా దాడి చేసి తప్పు చేసిన బీజేపీ తిరిగి తమ గాంధీ భవన్ ను ముట్టడి స్తామనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు గాంధీ భవన్ ను ముట్టడిస్తే తాము బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. బీజేపీ నేతలతో పాటు కేంద్ర మంత్రులను సైతం ఘెరావ్ చేస్తామన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ తో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయాలని డిమాండ్ చేసినందుకు విద్యార్థులను ఘోరంగా చితకబాదడం దారుణమన్నారు. ఈ ఘటన కు నిరసనగా పిఎం ఇంటి ఎదుట రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ధర్నా చేశారని అన్నారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు దేశం లోని విద్యార్థులకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

# జూలై 24 న రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బంద్

**నారాయణఖేడ్ జులై 22( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



ఢిల్లీలో జరిగిన లాఠీ చార్జ్ కు నిరసనగా ఈనెల 24న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి అని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువతపై జరిగిన లాటి చార్జి కు నిరసనగా మరియు నీట్ పేపర్ కు లీకేజీ అయినా చీూా ను రద్దుచేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఈనెల 24న జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు విద్యార్థులపై యువతపై జరిగిన దాడిని యుఎస్ఎఫ్ఐ గా తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు ప్రశ్నిస్తే లాటి చార్జిలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ఈ సమస్యకు పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు

# మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

**గ్రామాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేపట్టాలి.**

**మత్తు పదార్థాల రవాణాను నివారిద్దాం - సమాజాన్ని కాపాడుకుందాం**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 22( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**




మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డివి డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, తో కలిసి జిల్లా కలెక్టర్ లి మత్తు పదార్థాల నియంత్రణపై ఎక్సైజ్, పోలీసు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీ, రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పాఠశాలల వద్ద వంద మీటర్ల లోపు పాన్ షాప్ లు,ఎలాంటి గుట్కా లాంటి అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, రెవెన్యూ, వైద్య శాఖల అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించి, మత్తు పదార్థాలు, పొగాకు విక్రయాలను నిరోధించాలన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జూనూా యాక్ట్ కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగ బాధితుల వల్ల సమాజానికి ముప్పు వాటిల్లే ప్రమాదముందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ.. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మత్తు పదార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా చేసిన కలిగివున్న కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎంహెచ్ఓ గణేష్ వర్ , జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, డీఎస్పీలు మెదక్ ప్రసన్నకుమార్, , ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల ఆర్టిజన్ల, అన్మ్యాన్ వర్కర్ల హామీలను వెంటనే అమలు చేయాలి.

**ఉద్యోగుల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది.**

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 22( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



విద్యుత్ కార్మికుల ఆర్టిజన్ల, అన్మ్యాన్ వర్కర్ల ఏప్రిల్ 8 నుండి చేసిన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న విమర్శించారు.. సమ్మె విరమింపజేసే సమయంలో ప్రభుత్వం పలు హామీలు ఇచ్చి, అనంతరం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు..

రాష్ట్రవ్యాప్తంగా ఞాణజూ హైదరాబాద్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడుతున్న ఆర్టిజన్ల, అన్మ్యాన్ వర్కర్లను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని అన్నారు. సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు కూడా ఇప్పటి వరకు చెల్లించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రభుత్వం తరపున ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన గానీ, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ గానీ ఇవ్వలేదని భూక్య జంపన్న అన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో టాడా వ్యవస్థలను ఏర్పాటు చేయడం వల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ఉపయోగం లేదని, అయితే ఈ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.

జిల్లాల్లో జేసీఎం పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్యుత్ సిబ్బందిపై పనిభారం పెరిగి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను విడుదల చేసి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, ఆర్టిజన్లు, అన్మ్యాన్ వర్కర్ల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న హెచ్చరించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి

**పీసీఆర్, పీఓఏ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 22 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

పీసీఆర్, పీఓఏ చట్టాలను జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం, పీసీఆర్, పీఓఏ చట్టాల అమలుపై సమీక్షా సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో చోటుచేసుకునే ఎస్సీ, ఎస్టీలపై వివక్ష, అట్రాసిటీ ఘటనలను అత్యంత బాధ్యతాయుతంగా పరిగణించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వెలుగులోకి రాని వాస్తవ ఘటనలను రెవెన్యూ, పోలీసు అధికారులు గుర్తించి, వాస్తవమైన ప్రతి కేసును నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. బాధితులకు చట్టప్రకారం అందాల్సిన రక్షణ, సహాయం, ఆర్థిక ఉపశమనం, న్యాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో సబ్ డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆర్డీవోలకు ఆదేశించారు.

2022 నుండి ఇప్పటివరకు జిల్లాలో నమోదైన 144 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఆర్థిక ఉపశమనం కింద సుమారు రూ. 2.58 కోట్ల నిధులు అవసరమవగా, ఇప్పటివరకు రూ. 1.74 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అందులో 37 మంది బాధితులకు రూ. 68,87,500/- విడుదల చేసినట్లు, మిగిలిన అర్హులైన బాధితులకు ఆర్థిక ఉపశమనం అందజేసే ప్రక్రియ కొనసాగుతున్నట్లు వివరించారు. సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిపై జిల్లా కలెక్టర్ డీఎస్పీలను కేసుల వారీగా




వివరాలు అడిగి తెలుసుకుని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలని సూచించారు. దర్యాప్తును నిర్ణీత గడువులో పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని, గ్రామ, మండల స్థాయి కమిటీల ద్వారా అర్హులైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలని అన్నారు.

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, 2026 జూన్ నెలాఖరు వరకు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 31 కేసులు నమోదయ్యాయని తెలిపారు. అందులో 12 కేసులు దర్యాప్తు దశలో ఉండగా, 19



కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రతి కేసులో బాధితులకు పూర్తి రక్షణ కల్పిస్తూ, చట్టప్రకారం సత్వర న్యాయం అందేలా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి జగదీష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ, ఏసీపీలు, డీఎస్పీలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు రాజేందర్, దేవుజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**విద్యతో పాటు భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీటలి**

**వసతి గృహ విద్యార్థినులకు విద్యా, నిత్యావసర సామగ్రి పంపిణీ - మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**

**విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది**

**క్రమశిక్షణ, నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, జులై 22 (రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం, భద్రత, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వసతి గృహ విద్యార్థినులకు విద్యా, నిత్యావసర సామగ్రి పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొని విద్యార్థినులకు డ్రెస్ మెటీరియల్, కార్పెట్లు, టాయిలెట్ కిట్లు, స్వెటర్లు, షూస్, నైట్ డ్రస్సులు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో విద్యార్థుల భోజన నిధులను 10 శాతం పెంచి నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. హాస్టళ్లలో చిక్కీలు, కోడిగుడ్లు, నిర్ణీత మెనూ ప్రకారం ఆహారం సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చదువుకునేందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందన్నారు. యూనిఫాంలు, దుప్పట్లు, తువాళ్లు, షూస్, నైట్ డ్రస్సులు, ఇతర అవసరమైన వస్తువులతో పాటు అన్ని సంక్షేమ సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు పేదరికాన్ని అధిగమించి సివిల్స్, ఇతర అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కష్టపడి సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదివితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని మంత్రి సూచించారు. విద్యార్థినుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రాత్రి వేళల్లో పోలీసుల తనిఖీలు నిర్వహించడం, వాచ్‌మన్‌లు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి తర్వాత వసతి, రవాణా సౌకర్యాల లేమితో చదువు మానేసే పరిస్థితులు లేకుండా ప్రభుత్వం హాస్టళ్లను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్యార్థినులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేసి స్వయం సమృద్ధిని సాధించాలని సూచించారు. 'తల్లికి వందనం' వంటి సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని మంత్రి పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు డీఎస్సీతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలకు సిద్ధం కావాలని కోరారు. డిజిటల్ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కంప్యూటర్ సదుపాయాలను కల్పిస్తోందని, విద్యార్థులు వేదికపై మాట్లాడే భయాన్ని అధిగమించి డిబేట్లు, సెమినార్లు, ప్రెజెంటేషన్లలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కళాశాలల్లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని యాజమాన్యాలకు సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను సాకారం చేసేలా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులు, పౌష్టికాహారం, విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. హాస్టల్ జీవితం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పరస్పర సహకార భావం, పోటీ తత్వాన్ని పెంపొందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి పోటీ పరీక్షల్లో రాణించాలని, పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ తర్వాత చదువు మానేయకుండా డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ వరకు విద్యను కొనసాగించాలని సూచించారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భోజనం, ఇతర వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా తల్లిదండ్రులకు నిరంతరం తెలియజేయాలని వసతి గృహాల వార్డెన్లు, వెల్ఫేర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీనివల్ల తల్లిదండ్రులు, విద్యార్థులు, అధికారులు మధ్య మంచి అనుబంధం ఏర్పడుతుందని చెప్పారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచడం, భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్లను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హాస్టల్ గదులు, పరిసరాలను స్వయంగా పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రతి గదికి ఇన్‌ఛార్జ్‌లను నియమించి రొటేషన్ పద్ధతిలో బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. కిచెన్ పరిశుభ్రత, ఆహార నాణ్యత, మెనూ అమలును విద్యార్థులే నాయకత్వంతో పర్యవేక్షించాలని పేర్కొన్నారు. పరీక్షలకు ముందు మాత్రమే చదివే అలవాటు మానుకుని ప్రతిరోజూ నిరంతర సాధన చేయాలని, సందేహాలను వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వచ్చే ఏడాది రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతిభా



అవార్డులు సాధించాలనే లక్ష్యంతో కృషి చేయాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. చదువుతో పాటు సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, క్రీడలు, వక్తృత్వం, వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. భయాన్ని విడిచిపెట్టి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటేనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. భవిష్యత్ లక్ష్యాలపై ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకుని, కెరీర్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజానికి సేవ చేయాలంటే ముందుగా వ్యక్తిగతంగా విజయం సాధించాలని సూచిస్తూ, విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివారెడ్డి, వివిధ సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలోని కేసీ కెనాల్ సౌందరీకరణ పనులు వేగవంతం చేయాలి

**ఆగస్టు లోపే కేసీ కెనాల్ బ్యూటీఫికేషన్ పూర్తి చేయాలి**

**రూ.32 లక్షలతో కేసీ కెనాల్ అభివృద్ధి పనుల పరిశీలన**

**మెడికల్ కాలేజ్ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, జులై 22 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలోని కె.సి. కెనాల్ - నూనెపల్లె సప్లై ఛానల్ సుందరీకరణ (బ్యూటీఫికేషన్) పనులను ఆగస్టు నెలాఖరు లోపే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మెడికల్ కాలేజీ పరిధిలో రూ. 32 లక్షల వ్యయంతో చేపట్టిన కె.సి. కెనాల్ - నూనెపల్లె సప్లై ఛానల్ సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన ఆహ్లాదకర వాతావరణంలో ఉండేలా కెనాల్ సుందరీకరణ పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని సూచించారు. కెనాల్‌లో పాడైపోయిన లైనింగ్‌ను మరమ్మతు చేయడంతో పాటు ఇన్‌స్పెక్షన్ పాత్‌ను ఏర్పాటు చేసి గ్రావెల్ వేయాలని, కెనాల్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి దంపులు, పొదలు, కలుపు మొక్కలను పూర్తిగా తొలగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టెండర్ నిబంధనల ప్రకారం మూడు నెలల గడువులో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ, ఆగస్టు నెలాఖరు లోపే అన్ని పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కెనాల్ సమీపంలో ఉన్న మట్టి దంపులను వెంటనే తొలగించి, గ్రీనరీ అభివృద్ధి పనులు చేపట్టాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. కేసీ సబ్ కెనాల్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ పురోగతి, హాస్టల్ భవనాల సిద్ధత, విద్యా కార్యక్రమాల నిర్వహణ, ల్యాబ్‌ల పనితీరు తదితర అంశాలపై ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సురేఖను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఫ్యాకల్టీ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి బోధన, ల్యాబ్ కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు. మున్సిపల్ నీటి సరఫరా వంటి కొన్ని చిన్న సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో కేసు కెనాల్ ఈఈ ప్రతాప్, ఈఈ నిరంజన్ రెడ్డి, వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.హెచ్. రమ్యా రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రతి ప్రజా ఫిర్యాదుకు శాశ్వత, సంతృప్తికర పరిష్కారం అందించాలి

**ఎస్ ఎల్ ఏగడువులోపు అన్ని పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించండి**

**రీఓపెన్ దరఖాస్తులు తగ్గించడంపై ప్రత్యేక దృష్టి**






**నంద్యాల బ్యూరో, జూలై 22 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించి, ప్రతి ఫిర్యాదుకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిజిఆర్ఎస్ నోడల్ అధికారిని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ విభాగాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార తీరు, పెండింగ్ దరఖాస్తులు, సేవల నాణ్యత, ఆడిట్ ప్రమాణాలు, పౌరుల అభిప్రాయ సేకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ప్రజా ఫిర్యాదును కేవలం పరిష్కరించడం మాత్రమే కాకుండా, ఫిర్యాదుదారుడు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన, శాశ్వత పరిష్కారం అందించాలన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ గడువు ముగియకముందే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలో పరిష్కరించి ముగించాలని ఆదేశించారు. జిల్లాలో రీఓపెన్ దరఖాస్తుల శాతాన్ని గణనీయంగా తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, సమస్య మూలకారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం అందించడంతో పాటు, పౌరులకు సంతృప్తికరమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, ప్రీ-ఆడిట్ మరియు ఆడిట్ నాణ్యతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, వాటి శాతాన్ని పెంచేలా సమర్థవంతమైన విధానాలను అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిజిఆర్ఎస్ సిటిజెన్ ఫీడ్బ్యాక్ క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించడం సేవల నాణ్యతను మెరుగుపర్చడంలో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించే ప్రతి పౌరునికి క్యూ ఆర్ కోడ్ వినియోగంపై అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించి, సమస్య పరిష్కారమైన వెంటనే తమ అభిప్రాయాన్ని నమోదు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పిజిఆర్ఎస్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ బోర్డులు ప్రజలకు స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో ఏర్పాటు చేయబడినట్లు నిర్ధారించుకోవాలని, వాటి నిర్వహణ, వినియోగంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షలో పిజిఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్‌తో సేవల నాణ్యతకు కొత్త ఊతం

**ప్రజల అభిప్రాయాలతో మరింత పారదర్శకంగా ప్రభుత్వ సేవలు**

**ప్రతి పిజిఆర్ఎస్ కార్యాలయంలో ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూలై 22: (రిపబ్లిక్ న్యూస్):** ప్రజల సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా, సమర్థవంతంగా పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ పి జి ఆర్ ఎస్ ను మరింత ప్రజాకేంద్రీకృతంగా తీర్చిదిద్దే దిశగా పిజిఆర్ఎస్ సిటిజన్ ఫీడ్బ్యాక్ క్యూ ఆర్ కోడ్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ప్రభుత్వ సేవలపై ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించి, వాటి ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహించే కార్యాలయాల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల వద్ద పిజిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, అలాగే పి జి ఆర్ ఎస్ సేవలు అందించే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి శాఖ అధికారి తమ కార్యాలయాల ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద, ప్రజలకు స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో పిజిఆర్ ఎస్ ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఈ క్యూఆర్ కోడ్ వినియోగంపై అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించి, వారి సమస్య పరిష్కారమైన వెంటనే మొబైల్ ఫోన్ ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఫీడ్‌బ్యాక్ నమోదు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ప్రతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ బోర్డులు ఎల్లప్పుడూ స్పష్టంగా కనిపించేలా, సక్రమంగా నిర్వహించేలా సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించడం ద్వారా ప్రభుత్వ సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరచడంతో పాటు అధికారుల పనితీరును మరింత సమర్థవంతంగా సమీక్షించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పి జి ఆర్ ఎస్ ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ప్రభుత్వ సేవల నాణ్యత పెంపునకు సమర్థవంతంగా వినియోగిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

- పిజిఆర్ఎస్ ద్వారా మీ సమస్య పరిష్కారమైన అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ అభిప్రాయాన్ని నమోదు చేయండి
- మీ ఫీడ్‌బ్యాక్ ప్రభుత్వ సేవలను మరింత ప్రజా అనుకూలంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించేందుకు పాత్ర పోషిస్తుంది.
- జిల్లా, డివిజన్, మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించే ప్రతి పౌరుడు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం.
- ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ సేవల నాణ్యతను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## జీఎస్టి ఆడిట్ అసిస్టెంట్ కమిషనర్ గా జిట్టా వెంకటేశ్వర్లు



**నంద్యాల, జూలై 22, (రిపబ్లిక్ న్యూస్):** సెంట్రల్ జీఎస్టీ ఆడిట్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ గా ఐ.ఆర్.ఎస్ అధికారి జిట్టా వెంకటేశ్వర్లు ( జె. వి ) నియమితులయ్యారు. గుంటూరు అరండాలపేట మూడవ లైన్ రెండవ అడ్డురోడ్డు లో నూతనంగా నెలకొల్పిన జీఎస్టీ ఆడిట్ కార్యాలయంలో బుధవారం ఆయన నూతన బాధ్యతలు స్వీకరించారు. ఎ.పి సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు పి. వి. సత్యనారాయణ, గుమ్మడి సీతారామయ్యచౌదరి, ఎన్. ఎస్. నగేష్ బాబు, పి. కోటేశ్వరరావు తదితరులు నూతన అసిస్టెంట్ కమిషనర్ కు పుష్పగుచ్చం అందచేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ జె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కృష్ణా, ఎన్.టి.ఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలలోని జీఎస్టీ రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారుల అకౌంట్స్, రిటర్న్సు తనిఖీ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం గుంటూరులో ఆడిట్ సర్కిల్ కార్యాలయంను ఏర్పాటు చేసిందని తెలిపారు. జీఎస్టీ సూపరింటెండెంట్లు, ఇన్స్పెక్టర్లు తో కూడిన ఎనిమిది బృందాలు ప్రతిరోజు, ముందుగా నోటీసు పంపిన పన్ను చెల్లింపుదారుల వ్యాపార రికార్డులు, లావా దేవీల సమగ్రతను పరిశీలిస్తాయన్నారు. పన్ను తేడా లేదా లోపాలు గుర్తిస్తే, పన్ను చెల్లింపుతో పాటు వడ్డీ, జరిమానాతో సహా డిమాండ్ నోటీసు జారీ చేయబడుతుందని వివరించారు. తొలుత అసిస్టెంట్ కమిషనర్ కు జీఎస్టీ అధికారులు, సిబ్బంది ఘనమైన రీతిలో స్వాగతం పలికారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com